SAMAYAM

epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 128 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 8 మార్చి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

## ప్రపంచ గమనంలో భారతీయులదే
# కీలక పాత్ర

- ఎక్కడికి వెళ్లినా భారతీయ నిపుణులు కనిపిస్తారు
- గ్రీన్ ఎనర్జీలో స్వయం సమృద్ధితో పాటు ఎగుమతికి చాన్స్
- త్వరలో రివర్స్ మైగ్రేషన్ కూడా సాధ్యమే
- సంతానోత్పత్తిని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉంది
- ఢిల్లీ సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు

5



# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

### మూడు పంటలకని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వరా
### కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు.






# మహిళల రక్షణ సమాజం బాధ్యత

### మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి

### వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం

### ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు
### స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సీఎం రేవంత్



లొంగిన మావోయిస్టులకు
## ఆర్థిక, ఆరోగ్య భద్రత

### 130 మంది మావోయిస్టులు లొంగుబాటు
### గణపతి కూడా లొంగిపోవాలన్న సీఎం

శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు.

**హైదరాబాద్, మార్చి 7:** మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు.

.. వివరాలు 2లో



## బీర్‌బాటిల్‌లో చేపపిల్ల

.. వివరాలు 2లో

## వ్యభిచార ముఠా ఆటకట్టు

.. వివరాలు 2లో



# గద్దర్ అవార్డుల ప్రకటన

- చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు
- కమలహాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు
- సుద్దాల అశోక్ తేజకు సినారె అవార్డు


12



## విజయవాడలో కాల్పుల కలకలం

5





# 99రోజుల్లో లక్ష్యాలను చేరుకోవాలి

### హౌసింగ్ బోర్డులోని 5వేల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిచేయాలి
### పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2

ప్రజాపాలన- ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.



# హైదరాబాద్ కేంద్రంగా

## ప్రపంచస్థాయి ఏఐ ఆర్థిక ఆవిష్కరణలు

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, మార్చి 7:** కృత్రిమ మేధ ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం బాచుపల్లిలోని విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో ఫిక్కి నిర్వహించిన సిఎఫ్ఓల సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు. ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక సంస్థలు నగరంలో తమ ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ కేంద్రాలను స్థాపిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కృత్రిమ మేధ టెక్నాలజీ పాత్రను పూర్తిగా మార్చేస్తోంది. ఇప్పటివరకు కంపెనీ ఖర్చులను లెక్కించడానికి ఉపయోగపడిన టెక్నాలజీ, ప్రస్తుతం ఆవిష్కరణలు, మెరుగైన ఆర్థిక నిర్ణయాలకు సహాయపడుతోంది. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత బలమైన ఫైనాన్షియల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లలో ఒకటిగా అభివృద్ధి చెందింది. వ్యాన్ గార్డ్, యుబిఎస్ , వెల్స్ ఫార్గో, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మాస్ మ్యూచువల్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జెపి మోర్గాన్ చేస్ , గోల్డ్ మ్యాన్ శాక్స్, సిటి గ్రూప్ లాంటి ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నగరంలో భారీ టెక్నాలజీ, అనలిటిక్స్ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. నగరంలో ప్రస్తుతం 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మూడు లక్షల మందికి పైగా వృత్తి నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నాయి. తెలంగాణ ఐటీ రంగం ఎగుమతులు సంవత్సరానికి దాదాపుగా 40 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. తదుపరి దశ విస్తరణ కోసం ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐకేఏఎం లను ఏర్పాటు చేస్తున్నాం. వీటి ద్వారా ఏఐ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడం, డిజిటల్ మౌలిక వసతులను మెరుగుపర్చడం, ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నిపుణులను తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని మంత్రి అన్నారు. డిజిటల్ యుగంలో సీఎఫ్ఓల పాత్ర మరింత కీలకంగా మారింది కృత్రిమ మేధ, డేటా ఆధారిత రంగాల్లో పెట్టుబడులకు మార్గనిర్దేశర చేయడంలో వారి సేవలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని శ్రీధర్ బాబు వివరించారు. సదస్సులో మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, ప్రముఖ నిర్మాత, విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ అధ్యక్షుడు దగ్గుబాటి సురేశ్ బాబు, ఫిక్కి సిఎఫ్ ఓ కౌన్సిల్ ఛైర్మన్ రజనీష్ జైన్, కో ఛైర్మన్ సుబ్బయ్య కుమార్, విజ్ఞాన జ్యోతి సంస్థల సిఇఓ, మాజీ డిజిపి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ జిష్ణుదేవ్‌తో భట్టి భేటీ



**హైదరాబాద్, మార్చి 7:** మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీపై వెళుతున్న జిష్ణు దేవ్ వర్మని లోక్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్ప గుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలను పంచుకున్నారు. అలాగే ఇంతకాలం తెలంగాణ గవర్నర్గా ఇక్కడి అభివృద్ధిలో భాగమైనందుకు అభినందించారు. ఇటీవలి మార్పుల్లో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా వెళుతున్నారు. తెలంగాణకు శుక్లా రానున్నారు.

# కూకట్‌పల్లిలో వ్యభిచార ముఠా ఆటకట్టు

**హైదరాబాద్, మార్చి 7:** కూకట్‌పల్లిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను శనివారం సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. వ్యభిచార ముఠా నిర్వహిస్తున్న ఇద్దరితో పాటు మరో అయిదు మంది కస్టమర్లను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ముఠాకు చెందిన మరో ఇద్దరు మహిళలను రెస్క్యూ చేసినట్లు చెప్పారు. ఓ సమాచారం ఆధారంగా సైబరాబాద్‌కు చెందిన ఏహెచ్‌టీయూ బృందం రెయిడ్ నిర్వహించింది. సుమిత్రానగర్‌లో ఉన్న ఇండ్లపై దాడి నిర్వహించారు. రాకెట్ నడుపుతున్న వారితో పాటు కస్టమర్లను అదుపులోకి తీసుకున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కస్టమర్లను ఆకట్టుకుంటున్నట్లు గుర్తించారు. వారి నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూల్ చేస్తున్నట్లు తేల్చారు. భారీ మొత్తంలో డబ్బు వసూల్ చేసినా.. బాధితులకు మాత్రం తక్కువే ఇస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు.

# బీర్‌బాటిల్‌లో చేపపిల్ల



**హైదరాబాద్, మార్చి 7:** బీర్ తాగేందుకు వెళ్లిన ఓ వ్యక్తికి ఊహించని షాక్ తగిలింది. బీర్ బాటిల్‌లో ఓ చేపపిల్ల ఈదుతూ కనిపించింది. హైదరాబాద్ నాచారం పరిధిలోని మల్లాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. మల్లాపూర్‌లోని జేపీ వైన్ షాపులో ఓ వ్యక్తి శుక్రవారం నాడు కింగ్‌ఫిషర్ లైట్ బీర్ కొనుగోలు చేశాడు. దాన్ని తాగేందుకు మూత ఓపెన్ చేయగానే అందులో చేప పిల్ల కదులుతూ కనిపించింది. దీంతో ఒక్కసారిగా అవాక్కయిన కస్టమర్.. వెంటనే షాపు నిర్వాహకుడిని ప్రశ్నించాడు. అయితే అతనితో వైన్ షాపు నిర్వాహకులు దురుసుగా ప్రవర్తించారు. బీర్లు తాము తయారుచేయమని.. ఏదైనా ఉంటే తయారుచేసిన కంపెనీని అడుక్కోవాలని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. దీంతో బీర్ బాటిల్‌లో చేప కదలడాన్ని వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు.

# మహిళల రక్షణ సమాజం బాధ్యత

మొదటి పేజీ తరువాయి





ఈ సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత

### 130 మంది మావోయిస్టులు లొంగుబాటు

### గణపతి కూడా లొంగిపోవాలన్న రేవంత్

**హైదరాబాద్, మార్చి 7:** శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. రాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు. పూర్తి వివరాలు వీడియోలో చూడండి.

### ఆయుధాలను అప్పగించిన మావోలు

తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టుల నుంచి పోలీసులు ఇప్పటి వరకు 266 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. 124 తుపాకులు, 5205 తూటాలతో సహా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోయారు. మావోయిస్టులు సరెండర్ చేసిన ఆయుధాలలో రైఫిళ్లు ఇతర తుపాకులు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఇక, లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి ఇస్తోంది. తెలంగాణ ప్రభుత్వం జనజీవన స్రవంతిలో కలిసిపోయిన డివిజనల్ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యులకు నాలుగు లక్షల రూపాయలు, పార్టీ సభ్యులకు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలతో సహా జనజీవన స్రవంతిలో కలుస్తున్న క్యాడర్లకు అదనంగా ప్రోత్సాహకాలు అందనున్నాయి.

# 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

- హౌసింగ్ బోర్డులోని 5వేల రిజిస్ట్రేషన్ల పక్రియ పూర్తిచేయాలి
- పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, మార్చి 7:** ప్రజాపాలన– ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి శనివారంనాడు సచివాలయంలో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్దేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ప్లాట్లు, స్థలాలను వాయిదాల రూపంలో కొనుగోలు చేశారని ఇందులో కొంతమంది అసలు మరికొంతమంది వడ్డీలు చెల్లించాలని, ఇంకొంతమంది వాయిదాల గడువు ముగిసిపోయిందని ఈ విధంగా దాదాపు ఐదు వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉందని ఈసందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. దీనిపై మంత్రిగారు స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసలు, వడ్డీ, ప్రస్తుత మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ పోర్టల్ వల్ల ప్రజలు ఎవరూ అధికారుల చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని, పూర్తి సమాచారం పోర్టల్ లోనే ఉంటుందన్నారు. టాయింపుదారులు తమ రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధృవీకరణ మరియు ఇతర లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చు.డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా, పౌరులకు సేవలు మరింత చేర–ువవుతాయి. ఇది హౌసింగ్ బోర్డు మరియు అలాటీల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

### దానం , కడియంలపై తీర్పు రిజర్వ్



**హైదరాబాద్, మార్చి 7 :** తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు చివరిదశకు చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు శనివారంతో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ప్రధానంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్లపై దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ఛాంబర్ లో కీలక విచారణ జరిగింది. ఇప్పటికే పదిమంది ఎమ్మెల్యేలను ప్రశ్నించారు స్పీకర్, అనంతరం 8 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. దానం, కడియం కేసులో తీర్పు రిజర్వ్ ఉంచారు. ఉభయ పక్షాల వాదనలు విన్న అనంతరం ఈ కేసులో కూడా విచారణ ముగిసినట్లు స్పీకర్ కార్యాలయం ప్రకటించింది.

# వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీ నిధులు

- నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ
- విధివిధానాలు తయారుచేయాలి
- ఏప్రిల్ నెలాఖరు వరకు పచ్చిరొట్ట విత్తనాలను సిద్ధం చేయాలి
- రెడ్కో సహకారంతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు
- ఖరీఫ్ సీజన్ కోసం ముందుగానే ఎరువులు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**హైదరాబాద్, మార్చి 7:** వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించి, అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్దతి ఉంది అలా కాక, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్ధంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు రెడ్కో సంస్థ సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదట ప్రయోగాత్మకంగా జంగారెడ్డిపల్లి మరియు జనంపేట రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వాటి పనితీరును పరిశీలించిన తరువాత మొదటి దశలో రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో రెడ్కో ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఃూనున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించి నిల్వ ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కూడ ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటల సాగు విస్తృతంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మక్క పంటకు వరి లేదా పత్తి పంటలతో పోలిస్తే యూరియా అవసరం దాదాపు మూడింతలు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. నీటి నిల్వలు సమృద్ధిగా ఉండటం, నేలలో తేమ నిల్వ ఉండటం, అలాగే దక్షిణ పశ్చిమ రుతుపవనాలు సాధారణంగా ప్రారంభమవుతాయనే అంచనాల నేపథ్యంలో రానున్న ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం సుమారు 60.60 లక్షల హెక్టార్లలో సాగు అయ్యే అవకాశం ఉ ఒదని వెల్లడించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్?2026 సీజన్‌కు రాష్ట్రానికి 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు.

# మహిళా సాధికారతతోనే సామాజిక మార్పు

- సైబరాబాద్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన జీహెచ్ఎంసీ కమిషనర్ సృజన.. పారిశుధ్య కార్మికులకు గౌరవం



**హైదరాబాద్, మార్చి 7:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో శనివారం వేడుకలు అంబరాన్నంటాయి. 'గివ్ టు గెయిన్' థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ సృజన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వివిధ రంగాల ప్రముఖులు, పోలీస్ అధికారులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహిళలు ఏ రంగంలోనైనా రాణించాలంటే క్రమశిక్షణ, స్పష్టమైన లక్ష్యం, నిరంతర కృషి అవసరమని ఈ సందర్భంగా కమిషనర్ సృజన పేర్కొన్నారు. తన తండ్రి బాలరామయ్య స్ఫూర్తితో సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేసి, యూపీఎస్సీలో 44వ ర్యాంక్ సాధించిన విధానాన్ని వివరిస్తూ, యువత తమపై తాము నమ్మకం ఉంచితే ఎంతటి కఠినమైన లక్ష్యాన్నైనా సులభంగా సాధించవచ్చని ఆమె సూచించారు. సమాజంలో మహిళల ఆరోగ్యమే కుటుంబానికి పునాది అని పేర్కొంటూ, ప్రకృతి వ్యవసాయం మరియు పోషకాహారంపై వక్తలు అవగాహన కల్పించారు. 'సేవ' ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు విజయ్ రామ్ మాట్లాడుతూ రసాయన రహిత ఆహారం తీసుకోవాలని, సుభాష్ పాలేకర్ విధానాలను అనుసరిస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ప్రముఖ పోషకాహార నిపుణులు డాక్టర్ నిదా ఫాతిమా మాట్లాడుతూ శారీరక శక్తితో పాటు మెదడు పనితీరుకు, మానసిక ప్రశాంతతకు పోషక విలువలున్న ఆహారం ఎంతో అవసరమని వివరించారు. అలాగే కౌమార దశలో ఉన్న పిల్లల మానసిక వికాసంపై కన్సల్టెంట్ హరిణి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన మహిళా అధికారులతో పాటు, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న మియాపూర్, పటాన్‌చెరు, నిజాంపేట్, మాదాపూర్ ప్రాంతాల మహిళా పారిశుధ్య కార్మికులను వేదికపై ఘనంగా సన్మానించారు. ఏఎస్ఐ వనజ నేతృత్వంలో జరిగిన యోగా ప్రదర్శన, శ్రీలత-శ్రీకృష్ణల గీతాలాపన అలరించాయి. కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎక్స్‌పోలో చేనేత వస్త్రాలు, అలంకరణ వస్తువులు, పోషకాహార స్టాల్స్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీసీపీలు కోటి రెడ్డి, శ్రీనివాస్, అన్నపూర్ణ, ముత్యం రెడ్డి, సుధీంద్ర, సృజన కరణం, సంజీవ్, సాయి మనోహర్ మరియు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

## మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం: షబ్బీర్ అలీ

**కామారెడ్డి, మార్చి 7:** పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. శనివారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆయన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామానికి చెందిన భిక్కనూర్ లక్ష్మి, చిట్యాల రాజమణిలకు నిర్మించిన ఇళ్లలో శాస్త్రోక్తంగా గృహప్రవేశాలు నిర్వహించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పాదయాత్ర సమయంలో కూలిపోయిన ఇళ్లను చూసి చలించిపోయారని, అధికారంలోకి రాగానే ఇళ్లు నిర్మించి ఇస్తానని ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకున్నారని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు లబ్దిదారులకు నిత్యావసర సరుకులు, వస్త్రాలను అందజేశారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కతో ఫోన్ ద్వారా మాట్లాడించగా, ఆమె లబ్దిదారులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు.



# పోలీసులతో టచ్‌లో మావో అగ్రనేత గణపతి?

- లొంగిపోవాలని ఇప్పటికే సీఎం, డీజీపీల వినతి



**హైదరాబాద్, మార్చి 7:** మావోయిస్టు అగ్రనేత గణపతి తెలంగాణ పోలీసుల టచ్‌లోకి వచ్చాడరిన సమాచారం. నిజానికి శనివారం లొంగిపోతాడని ప్రచారం జరిగింది. కానీ అలా జరగలేదు. అయితే వారం, పది రోజుల్లో గణపతి లొంగిపోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలీస్ బృందం నేపాల్, ఫిలిప్పీన్స్ వెళ్లనుంది. గణపతి పోలీసుల ముందు లొంగిపోతే రక్షణ కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి పిలుపు ఇచ్చిన గంటల్లోనే గణపతి పోలీసుల టచ్‌లోకి వచ్చాడంటూ వార్తలు రావటం గమనార్హం. ఇకపోతే నేటితో తెలంగాణ మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ అంతర్థానమైంది డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తెలంగాణకు చెందిన 7 మంది మావోయిస్టులు మాత్రమే మిగిలి ఉన్నారని, ఆ ఏడు మంది తెలంగాణలో కాకుండా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని వెల్లడించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 'మావోయిస్టు అగ్రనేత గణపతి అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన అనారోగ్య కారణాలతో అజ్ఞాతంలో ఉ న్నట్టు సమాచారం ఉంది. లొంగిపోవాలని గణపతికి విజ్ఞప్తి చేస్తున్నాము. మావోయిస్ట అగ్ర నేతలు లొంగిపోవడంతో.. రాష్ట్ర కమిటీ నేతలు, కమిటీ సభ్యులు కూడా లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని లొంగిపోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రస్తుతం లొంగిపోయిన 130 మందిని వివిధ ప్రాంతాల నుండి తీసుకుని వచ్చాం. 130 మందిని ఒక చోట చేర్చడానికి మా డిపార్ట్‌మెంట్ తీవ్రంగా శ్రమించింది. లొంగిపోయిన మావోయిస్టులకు నిబంధనలకు అనుగుణంగా పునరావాసం కల్పిస్తాం' అని అన్నారు.



# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

## మూడు పంటలకని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వరా

## కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు

**కరీంనగర్, మార్చి 7:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం గోపాలరావుపల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# కామారెడ్డిలో చిన్నారుల మిస్సింగ్ కలకలం

## పదేళ్ల లోపు ఐదుగురు చిన్నారులు అదృశ్యం

## రంగంలోకి దిగిన పోలీసులు



**కామారెడ్డి, మార్చి 7:** కామారెడ్డి పట్టణంలోని గంటల వ్యవధిలోనే చిన్నారుల మిస్సింగ్ కలకలం రేపుతోంది. 24 గంటల వ్యవధిలో ఐదుగురు చిన్నారులు అదృశ్యం కావడం ఆందోళనకు గురిచేస్తోంది. అదృశ్యం అయిన వాళ్ళంతా 10 ఏళ్ల లోపు పిల్లలే. కామారెడ్డి పట్టణంలోని సంగి కాలనీకి చెందిన సింహాద్రి(10), విజయ్(9) అనే ఇద్దరు చిన్నారులు శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సాయంత్రం దాటినా పిల్లలు రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు.. ఆర్బీ నగర్ కాలనీకి చెందిన అక్కాచెల్లెళ్లు అదృశ్యం కావడం మరింత భయాందోళనకు గురిచేస్తోంది. సీపాత్(8), అయాత్(7), మరియం(5) అనే ముగ్గురు పిల్లలను వారి తండ్రి ఆటోలో తీసుకువెళ్లి ఒక షాపు వద్ద వదిలిపెట్టాడు. కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి చూసేసరికి అక్కడ వాళ్లు కనిపించకుండా పోయారు. చిన్నారు అదృశ్యంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. బాధిత కుటుంబాల ఇంటికి వద్దకు వెళ్లిన కామారెడ్డి అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి వివరాలు సేకరించారు. కామారెడ్డి పట్టణ సీఐ నరహిరి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్ ఆధ్వర్యంలో పోలీసులు 3 బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

# సివిల్స్‌లో ఓబీసీ అభ్యర్థులకు ర్యాంకులు

## అభినందించిన తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్



**హైదరాబాద్, మార్చి 7:** ఇటీవల విడుదలైన సివిల్ పరీక్షా ఫలితాల్లో తెలంగాణకు చెందిన 20 మంది అభ్యర్థులకు మంచి మార్కులు రావటం, అందులో 10 మంది అభ్యర్థులు ఓబీసీ వర్గానికి చెందినవారు కావడం ఎంతో సంతోషదాయకమని తెలంగాణ బీసీ కమిషన్ అభివర్ణించింది. బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి తెలంగాణ నుండి మంచి ర్యాంకులు సాధించిన 20 మంది అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. తెలంగాణ నుండి మంచి ర్యాంకులు వచ్చిన 20 మందిలో 10 మంది బీసీ వర్గాలకు చెందిన వారు కావడం బీసీల్లో విద్యాపరంగా కలుగుతున్న చైతన్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు.



సంపాదకీయం

# మహిళలకు వందనాలు!

భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్త్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మీ, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పుకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పుడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవారుల జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్లు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్దరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధరంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే ..ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరివించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు. 1909 ఫిబ్రవరి 28న జాం న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటినుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పుడే మన సంస్కృతిని ముందుకు తీసుకుని పోగలం. అంతేగాకుదు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.

# ట్రంప్ తదితరుల హత్యకు ప్లాన్

- ఇరాన్ ప్రోద్బలంతో రంగంలోకి ఆసిఫ్ మర్చంట్
- పాకిస్థానీని దోషిగా తేల్చిన స్థానిక కోర్టు





**న్యూయార్క్, మార్చి 7:** డోనాల్ట్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసిన కేసులో పాకిస్థానీ వ్యక్తిని అమెరికా న్యాయశాఖ శుక్రవారం దోషిగా తేల్చింది. ఇరాన్ ఆదేశాల ప్రకారం అతను అమెరికా రాజకీయ వేత్తలను హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు అమెరికా న్యాయశాఖ ఆరోపించింది. నిందిత వ్యక్తిని ఆసిఫ్ మెర్చంట్‌గా గుర్తించారు. 2020లో ఇరాన్ మిలిటరీ నేత ఖాసిమ్ సొలేమని హత్యకు ట్రంప్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో పాటు కొందరు అమెరికా నేతలను హత్య చేయాలని ఆసిఫ్ మెర్చంట్ ప్లాన్ చేశారు. దీని కోసం అమెరికాలో కొందర్ని రిక్రూట్ చేసేందుకు అతను ప్లాన్ చేశాడు. ఆసిఫ్ టార్గెట్‌లో ట్రంప్‌తో పాటు జో బైడెన్, నిక్కీ హేలీ కూడా ఉన్నారు. ఇరాన్ అధికారుల ఆదేశాల ప్రకారం అమెరికా నేతల హత్య కోసం ఆసిఫ్ రిక్రూట్మెంట్‌కు పాల్పడ్డాడని, దీన్ని ఉగ్రవాద చర్యగా భావిస్తున్నామని అమెరికా న్యాయశాఖ పేర్కొన్నది. న్యూయార్క్ సిటీ కోర్టు ఈ కేసుపై గత వారం వాదనలు జరుగుతున్నాయి. అయితే ఇరాన్‌లోని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్‌తో కలిసి హత్యలకు ప్లాన్ చేసినట్లు ఆసిఫ్ మర్చెంట్ అంగీకరించాడు. అయితే టెహ్రాన్‌లో ఉన్న తన ఫ్యామిలీని కాపాడుకోవాలన్న భయంతో ఆ పనిచేసినట్లు చెప్పాడు. ఇరాన్ టాప్ కమాండర్ ఖాసీం సులేమాని హత్యకు ప్రతీకారంగా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో సహా ఇతర రాజకీయ నేతల హత్యకు కుట్రలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటోన్న పాకిస్థాన్ వ్యాపారి ఆసిఫ్ మర్చంట్ ను యూఎస్‌లోని బ్రూక్లిన్ న్యాయస్థానం దోషిగా తేల్చింది. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. ఇరాన్‌తో సంబంధాలున్న అతడికి ఈ కుట్ర కేసులో జీవిత ఖైదు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ వద్ద ఆసిఫ్ మర్చంట్ శిక్షణ పొందినట్లు రుజువైందని అమెరికా న్యాయస్థానం పేర్కొంది. ప్రముఖ రాజకీయ నాయకుల హత్య కోసం ఐఆర్‌జీసీ తనను 2024లో అమెరికాకు పంపించిందని అతడు విచారణలో అంగీకరించాడు. అయితే, తుది లక్ష్యం ఎవరనేది తనకు వెల్లడించలేదని తెలిపాడు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, మాజీ అధ్యక్షుడు జో బైడెన్ , 2024 అధ్యక్ష రేసులో ఉన్న నిక్కీ హేలితో సహా పలువురు కీలక రాజకీయ నేతలు తమ టార్గెట్‌లో ఉన్నట్లు పేర్కొన్నాడు. అయితే, ఈ ఆరోపణలను ఇరాన్ గతంలోనే ఖండించింది. ఈ హత్య కుట్రతో తమకు సంబంధం లేదని తెలిపింది. పాకిస్థాన్‌లోని పలు బ్యాంకుల్లో కొన్నేళ్ల పాటు పనిచేసిన ఆసిఫ్.. ఆ తర్వాత వస్త్ర వ్యాపారంలోకి అడుగుపెట్టాడు. అతడికి పాక్‌లో వివాహం కాగా.. ఇరాన్‌కు చెందిన మహిళనూ పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది. 2024 ఏప్రిల్‌లో అమెరికాకు వచ్చిన ఆసిఫ్.. కిరాయి హంతకుల ఏర్పాటు కోసం ఓ వ్యక్తితో తన ప్రణాళిక గురించి చర్చించాడు. అయితే, ఆ వ్యక్తి అండర్‌కవర్‌లో ఉన్న అధికారిగా సమాచారం. అధ్యక్ష ఎన్నికల సమయంలో పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. దీనికి ఒకరోజు ముందు అండర్‌కవర్ అధికారి సమాచారం మేరకు.. ఆసిఫ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పాక్‌కు పారిపోయేందుకు విమానం ఎక్కడానికి సిద్ధమవుతుండగా అతడిని పట్టుకున్నారు.

# మా దాడులు ఉద్దేశ్యపూర్వకం కాదు

## గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడి క్షమాపణలు



**టెహ్రాన్, మార్చి 7:** గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. ఇరుగుపొరుగు దేశాలపై క్షిపణలు, డ్రోన్ దాడులు చేసే ఉద్దేశం తమకు లేదని చెప్పారు. అయితే ఆయా దేశాలు తమ భూభాగాల నుంచి ఇరాన్‌పై దాడిని ప్రారంభించకుంటే తాము కూడా దాడి చేయమని అన్నారు. ఇరాన్ తాత్కాలిక నాయకత్వ మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు లక్ష్యంగా ఇరాన్ దాడులు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆ దేశం తాజా ప్రకటనతో ఉద్రిక్తతలు సడలే అవకాశం ఉంది. ఘర్షణల కారణంగా పొరుగుదేశాల్లో అనిశ్చితి తలెత్తడంపైనా పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. గల్ఫ్ ప్రాంతంలో సంక్షోభం మరింత విస్తరించాలని ఇరాన్ కోరుకోవడం లేదని అన్నారు. 'ఇరాన్ జరిపిన దాడులకు పొరుగు దేశాలకు వ్యక్తిగతంగా, ఇరాన్ తరఫున క్షమాపణలు తెలియజేసుకుంటున్నాను' అని ఆయన పేర్కొన్నట్టు ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపింది. పొరుగుదేశాలపై దాడులు చేయమని ఇరాన్ అధ్యక్షుడు ఓవైపు చెబుతూనే మరోవైపు అమెరికా–ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలవంచే ప్రసక్తే లేదని చెప్పారు. ఇరాన్ ప్రజలు ఎన్నడూ లొంగిపోరని, ఇరాన్‌ను లొంగదీసు కోవచ్చని అనుకునే వాళ్లు ఎప్పటికీ సక్సెస్ కారని, తమ దేశాన్ని తాము కాపాడుకుంటామని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కాగా, పొరుగుదేశాలపై దాడి చేయమని ఇరాన్ అధ్యక్షుడు ప్రకటించిన ప్పటికీ గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. దుబాయ్, అబుదాబి వంటి ప్రధాన నగరాల్లో పేలుళ్లు వినిపిస్తున్నాయి. క్షిపణులు, డ్రోన్‌లను ఎయిర్ డిఫెన్స్ సిస్టంలు అడ్డుకుంటున్న శబ్దాలు వినిపిస్తున్నాయి. విమానాశ్రయం సమీపంలో పెద్ద శబ్దం వినిపించడంతో దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆపరేషన్లను శనివారం నాడు నిలిపివేశారు. ఇది చిన్న ఘటనేనని, అయితే ప్రయాణికుల భద్రత రీత్యా విమాన సర్వీసులను రద్దు చేశామని అధికారులు తెలిపారు. తాజా ఘర్షణల్లో ప్రాణనష్టం కూడా భారీగానే ఉన్నట్టు చెబుతున్నారు. ఇరాన్‌లో 1,200మంది ప్రాణాలు కోల్పోగా, లెబనాన్‌లో సుమారు 200 మంది ఇజ్రాయెల్‌లో డజను మంది ప్రాణాలు కోల్పోయారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఆరుగురు అమెరికా సైనికులు మరణించినట్టు చెబుతున్నారు. గల్ఫ్ వ్యాప్తంగా ఎయిర్ ట్రావెల్‌కు అంతరాయం కలగడంతో వేలాది విమానాలు రద్దవుతున్నాయి. క్షిపణులు, డ్రోన్ దాడుల భయంలో పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి.



# గూగుల్ సీఈఓ పిచాయ్‌కు భారీ జీతం

## కంపెనీ లాభాల దృష్ట్యా 692 మిలియన్ డాలర్లకు పెంపు

**న్యూయార్క్, మార్చి 7:** గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ నాయకత్వంలో అల్ఫాబెట్ మార్కెట్ విలువ పైపైకి దూసుకెళుతోంది. కంపెనీ భారీ మెుత్తంలో లాభాలు గడిస్తోంది. గతంలో 535 బిలియన్ డాలర్లు ఉన్న మార్కెట్ విలువ ఇప్పుడు 3.6 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ నేపథ్యంలో కంపెనీ ఉన్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్న సుందర్ పిచాయ్‌కి అల్ఫాబెట్ శుభవార్త చెప్పింది. తాజాగా, భారీ మొత్తంలో ప్యాకేజీని ప్రకటించింది. ది ఫైనాన్షియల్ టైమ్స్ శనివారం తెలిపిన వివరాల మేరకు.. పిచాయ్ ప్యాకేజీని రానున్న మూడేళ్లలో 692 మిలియన్ డాలర్లకు పెంచుతూ అల్ఫాబెట్ కీలక నిర్ణయం తీసుకుంది. మన ఇండియన్ కరెన్సీలో దాని విలువ 6,361 కోట్ల రూపాయలు. 692 మిలియన్ డాలర్లలో పిచాయ్ జీతం కేవలం 2 మిలియన్ డాలర్లు మాత్రమే. మిగిలినదంతా పనితీరు ఆధారిత స్టాక్స్ , పరిమిత స్టాక్స్ రూపంలో ఉండనుంది. పిచాయ్‌కి ఇచ్చే పనితీరు ఆధారిత స్టాక్స్ విలువ 126 మిలియన్ డాలర్లుగా ఉంది. పరిమిత స్టాక్స్ ద్వారా పిచాయ్ 84 మిలియన్ డాలర్లు అందుకోనున్నారు. అల్ఫాబెట్ అనుబంధ సంస్థలు వ్యేమోలో 130 మిలియన్ డాలర్ల విలువైన షేర్స్.. వింగ్ ఏవియేషన్‌లో 45 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను యజమాన్యం కేటాయించింది. పిచాయ్ నాయకత్వం మీద ఉన్న నమ్మకంతోటే ప్యాకేజీ భారీగా పెంచినట్లు అల్ఫాబెట్ బోర్డ్ పేర్కొంది. కాగా, 53 ఏళ్ల సుందర్ పిచాయ్ 2004లో అల్ఫాబెట్‌లో ఉద్యోగంలో చేరారు. క్రోమ్‌ను అభివృద్ధి చేయటంలో కీలక పాత్ర పోషించారు. అంచెలంచెలుగా ఎదిగి గూగుల్ సీఈఓ స్థానానికి చేరుకున్నారు.

# ఖమేనీ నలుగురు కుమారులు క్షేమం

## ఆన్‌లైన్‌లో ఫోటోలు విడుదల

**టెహ్రాన్, మార్చి 7:** ఇజ్రాయెల్ తొలి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లి అలీ ఖమేనీ మృతి తీవ్ర సంచలనమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు తలెత్తాయి. ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీపాటు ఆయన కొడుకుల్లో ఒకరు మృతి చెందినట్టు తొలి వార్తలు వచ్చాయి. అయితే తాజా సమాచారం ప్రకారం ఆయన కుమారులు నలుగురు క్షేమంగా ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు ఆన్‌లైన్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఖమేనీ మరణించినప్పటికీ ఆయన నలుగురు కొడుకులైన ముస్తాఫ్ ఖమేనీ, మొజ్తబా ఖమేనీ, మసూదు ఖమేనీ, మెయిసమ్ ఖమేనీలు సురక్షిత ప్రాంతంలో ఉన్నట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. వారి ఫోటోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఖమేనీ మృతి తర్వాత సుప్రీం లీడర్ ఎంపిక కోసం అన్వేషణ జరుగుతున్న తరుణంలో ఫోటోలు విడుదల కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఖమేనీ తన వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ రహస్యంగా ఉంచేవారు. అరుదుగా మాత్రమే ఆయన తన భార్య, కుమారులతో కనిపించే వారు. క్రియాశీలక రాజకీయాలకు కుమారులను దూరంగా ఉంచేవారు. ఆయన కుటుంబంలోని ఒకరిద్దరు మాత్రమే రాజకీయాల్లో ప్రభావం కనబరచే వారని చెబుతుంటారు. ఖమేనీ భార్య మన్సూరే భోజస్తే బాఘెర్జాదే ఎప్పుడూ ప్రచారానికి దూరంగానే ఉండేవారు. ఇరాన్‌లోని ఓ ప్రముఖ వ్యాపారి కుటుంబంలో 1947లో ఆమె జన్మించారు. 1964 ఖొమేనీని వివాహమాడారు. ఇరాన్‌లోని తలెత్తిన ఇస్లామిక్ విప్లవంతో సహా ఇరాన్ రాజకీయ చరిత్రలో సంక్లిష్ట పరిస్థితి ఏర్పడినప్పడల్లా ఖమేనీకి ఆమె బాసటగా నిలిచారు. ఇజ్రాయెల్ ఇటీవల జరిపిన దాడల్లో ఖమేనీ మరణించడంలో ఆయన కుటుంబం భవిష్యత్తు, ప్రతీకార చర్యలకు దిగే అవకాశాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో ఖమేనీ స్థానంలో ఎవరు వచ్చినా వాళ్లను లక్ష్యంగా చేసుకుంటామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశ ప్రభుత్వం నియమించిన ఏ నాయకుడినైనా నిస్సందేహంగా అంతం చేస్తామని హెచ్చరించారు. ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టేది లేదన్నారు. ఈ క్రమంలోనే ఖమేనీ రెండో కుమారుడు మజ్తబాను తమ సుప్రీం నేతగా ఇరాన్ అసెంబ్లీలోని కీలక నేతలు ఎన్నుకున్నట్టు ప్రచారం జరుగుతోంది.





# విజయవాడలో కాల్పుల కలకలం

మొదటి పేజీ తరువాయి

కాగా, కాల్పులు జరిపిన వ్యక్తిని వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అతడిని ఈగల్ టీమ్ విచారిస్తున్నట్టు పోలీసులు చెప్పుకొచ్చారు. విజయవాడ బస్టాండ్ సమీపంలోని హోటల్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఊహించని పరిణామం ఎదురైంది. ఓ వ్యక్తి పోలీసులపైనే తుపాకీతో కాల్పులు జరిపేందుకు ప్రయత్నించడం నగరంలో సంచలనంగా మారింది. విజయవాడ పోలీసులు, ఈగల్ అధికారులు బస్టాండ్ సమీపంలోని బాలాజీ హోటల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. తనిఖీ చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి అకస్మాత్తుగా తన వద్ద ఉన్న తుపాకీతో అధికారులపై కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. ఈ సమయంలో నిందితుడు ట్రిగ్గర్ నొక్కినప్పటికీ, టెక్నికల్ లోపం కారణంగా బుల్లెట్ ఛాంబర్‌లోకి రాకపోవడంతో అధికారులు ప్రాణాపాయం నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. కాల్పులు విఫలం కావడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పోలీసులు, ఈగల్ అధికారులు ప్రాణాలకు తెగించి అతడిని వెంటాడి పట్టుకున్నారు. అసలు ఆ వ్యక్తి విజయవాడకు ఎందుకు వచ్చాడు, గన్ ఎలా వచ్చింది., ఎవరినైనా హతమార్చేందుకు అతడు కుట్ర పన్నాడా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బహిరంగ ప్రదేశంలో, అది కూడా రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో ఇలాంటి ఘటన జరగడం సామాన్య ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేసింది.

# జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు అస్వస్తత

**అధికారులతో సమీక్ష చేస్తుండగా వాంతులు**



**రాజమండ్రి, మార్చి 7:** రాజమండ్రి పర్యటనలో ఉన్న జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మాక్వానా శనివారం అస్వస్తతకు గురయ్యారు. ఆయన రాజమండ్రిలో విస్తృత్తంగా పర్యటించారు. ఈ పర్యటనలో కిషోర్ మాక్వానా.. స్వల్ప అస్వస్థతకు గురికావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రాజమండ్రిలోని ఓఎన్జీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఓఎన్జీసీ అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. సమావేశం జరుగుతున్న సమయంలోనే కిషోర్ మాక్వానా అస్వస్థతకు గురయ్యారు. ఈ సమావేశంలో ఉండగానే ఆయనకు వాంతులు కావడంతో వెంటనే అధికారులు స్పందించి సమీపంలోని డెల్టా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించగా ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతున్నట్లు సమాచారం. అధికారులు వెంటనే స్పందించడంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో కిషోర్ మాక్వానా చికిత్స పొందుతున్నారు.

# నేడు ఇంద్రకీలాద్రిలో మహాకుంభాభిషేకం

**అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు అని, అచ్చన్న**



**విజయవాడ, మార్చి 7:** మహా కుంభాభిషేకం సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మను హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి అచ్చెన్నాయుడు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు దేవస్థానం అధికారులు. అమ్మవారి దర్శనానంతరం కంచి కామకోటి పీఠాధిపతులను హోం మంత్రి అనిత కలిశారు. అనంతరం హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారిని ఎన్నిసార్లు దర్శించుకున్నా తనివి తీరదని తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు మహా కుంభాభిషేకం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈరోజు, రేపు అంతరాలయ దర్శనం నిలిపివేస్తారని అన్నారు. ప్రతి 12 ఏళ్లకు వచ్చే ఈ మహా కుంభాభిషేకం మహోత్సవాన్ని వీక్షించేందుకు లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేక మహోత్సవాలు రెండోరోజుకు చేరుకున్నాయి. రేపు(ఆదివారం) ఉదయం 9:34 గంటలకు ప్రధాన ఘట్టమైన కుంభాభిషేకం జరుగనుంది. మహోత్సవాల్లో భాగంగా కంచి పీఠాధిపతి శంకర జయేంద్ర సరస్వతి కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

# ప్రపంచ గమనంలో భారతీయులదే కీలక పాత్ర

**న్యూఢిల్లీ, మార్చి 7:** నిపుణులు, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతు క్కుంటూ వచ్చే రోజులు వచ్చాయని, త్వరలోనే 'రివర్స్ మైగ్రేషన్' ప్రారంభ మవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు. గతంలో మన నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతా లకు వెళ్లడం 'మేధో వలస'గా భావించేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. ప్రపంచ గమనంలో భారతీయుల పాత్ర, నాలెడ్జ్ ఎకానమీలో దేశం సాధించబోతున్న ప్రగతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారన్నారు. సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ– అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన 'రైసినా డైలాగ్' సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంతో కలిసి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందే. డిప్లమసీ, ప్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోంది. మన దేశం భవిష్యత్‌లో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉ న్నారు. ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధులు పెరుగుతున్నారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5శాతమే ఉంది. 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉ ండాలని చెబుతున్నా. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్ల లు ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తాం. భవిష్యత్‌లో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉ ంది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. విభిన్నంగా ఆలోచించే వారికోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నాం.




డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్ సిటీలు కూడా నిర్మి స్తున్నాం. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో పెను మార్పులు వస్తాయి. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఐటీ రంగం నుండి గ్రీన్ ఎనర్జీ వరకు, జనాభా విధానం నుండి ఏఐ వరకు భవిష్యత్ భారత్ ఎలా ఉండబోతోందో తన విజ న్‌ను పంచుకున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ డిప్లొమాట్లు భారతీయులేనని చంద్రబాబు కొనియాడారు. ఎక్కడికి వెళ్లినా స్థానిక సంస్కృతులతో కలిసిపోవడంలో భారతీయులకు మించిన వారు లేరన్నారు. నవ్యాంధ్రను డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. భారత్ ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ సాధిస్తోందని, భవిష్యత్తులో దేశం విద్యుత్తును ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఏఐ , క్వాంటం ఏఐ అల్గారిథమ్స్ రంగాల్లో యువతకు అపారమైన అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి నిదర్శనంగా ఇటీవల శిక్షణ కోసం పిలుపునిస్తే 50 వేల మంది యువత రిజిస్టర్ చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. దేశం ఎదుర్కోబోతున్న 'ఏజింగ్' అంటే వృద్ధాప్య జనాభా సమస్యపై చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. గతంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన తాను, ఇప్పుడు భవిష్యత్ ప్రమాదాన్ని గుర్తించి 'జనాభా నిర్వహణ' గురించి మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఏపీలో ఫెర్టిలిటీ రేటును 1.5 నుండి 2.1కు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించారు. మూడో బిడ్డ పుడితే రూ. 25 వేల ఆర్థిక సాయంతో పాటు, ప్రతి నెలా రూ. 1,000 అందించాలని నిర్ణయించాం అన్నారు. తల్లిదండ్రులకు ప్రోత్సాహకంగా చైల్డ్ కేర్ లీవ్ వంటి సౌకర్యాలపై ఆలోచన చేస్తున్నాం. గతంలో భారతదేశంలో ఉన్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దేశానికి పెద్ద ఆస్తి అని, ప్రస్తుతం మైక్రో ఫ్యామిలీల వల్ల వస్తున్న మార్పులపై ప్రజల దృక్పథం మారాలని ఆయన పిలుపునిచ్చారు.

# నీటిపారుదల లస్కర్లకు శుభవార్త

**రోజువారీ వేతనం 350 నుంచి 550కి పెంపు**

**ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం**

**అమరావతి, మార్చి 7:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సాగునీటి వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బందికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం తీపి కబురు అందించింది. జలవనరుల శాఖలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న 'లస్కర్ల' దశాబ్దాల కష్టాన్ని గుర్తించి.. వారి రోజువారీ వేతనాన్ని భారీగా పెంచుతూ అధికారిక ఉ త్తర్వులు జారీ చేసింది. గతంలో వీరికి అందుతున్న అరకొర వేతనాల స్థానంలో.. గౌరవప్రదమైన జీతభత్యాలను కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం జారీ చేసిన జీవో ప్రకారం.. ఇప్పటివరకు లస్కర్లకు చెల్లిస్తున్న రోజువారీ వేతనం రూ.350 నుంచి రూ.550కి పెరిగింది. అంటే ప్రతి రోజూ రూ.200 అదనంగా లబ్ధి చేకూరనుంది. నెలకు సగటున లెక్కగడితే.. ఒక్కో కార్మికుడికి సుమారు రూ.6,000 వరకు అదనపు వేతనం లభిస్తుంది. పెరిగిన జీవన ప్రమాణాలు, నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ సానుకూల నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ రంగమే వెన్నెముకగా ఉన్న రాష్ట్రంలో.. సాగునీటి పంపిణీ వ్యవస్థను కంటికి రెప్పలా కాపాడేది లస్కర్లే. వీరు సాగునీటి కాలువలు, తూముల ద్వారా పొలాలకు సక్రమంగా నీటిని విడుదల చేయడం.. షట్టర్ల మూసివేత, ఓపెనింగ్ మరియు గేట్ల



నిర్వహణను పర్యవేక్షించడం.. కాలువల గట్టుల పటిష్టతను చూడటం, ప్రమాదకరమైన లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టడం.. ఆఖరి ఆయకట్టు రైతు వరకు నీరు అందేలా నిరంతరం పహారా కాయడం వంటి పనులు చేస్తుంటారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ వేతన పెంపు డిమాండ్‌ను పరిష్కరించడం ద్వారా.. క్షేత్రస్థాయిలో పని చేసే కార్మికుల్లో మనోధైర్యం పెరగనుంది. ముఖ్యంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగడమే కాకుండా.. సాగునీటి పంపిణీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆందోళనకరంగా ఏపీ ఆర్థికస్థితి

**తప్పుడు లెక్కలతోతప్పుదోవ పట్టించే యత్నం**

**అభివృద్ధికి, ఆదాయ లెక్కలకు పొంతనేదీ**

**ఎక్స్ వేదికగా పయ్యావుల కేశవ్‌పై బొత్స ఆగ్రహం**

అమరావతి, మార్చి 7: ఏపీలో ఆందోళనకరమైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోందని, కల్పిత జీఎస్‌డీపీ గణాంకాలతో వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రచారం చేస్తున్నారంటూ కాగ్ లెక్కలను మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ బహిర్గతం చేశారు. తప్పుడు లెక్కలపై బొత్స మండిపడ్డారు. ఈ మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ కౌంటరిచ్చారు. మంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి.. కాగ్ రిపోర్టు డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేయలేక పోతున్నానని చెప్పడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఈ మేరకు విపక్షనేత బొత్స సత్యనారాయణ ఎక్స్ వేదికగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌పై విమర్శలు గుప్పించారు. రాష్ట్రం ప్రస్తుతం ఒక ఆందోళనకర మైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాల్లో అది స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, మీ ప్రభుత్వం కల్పితమైన గణాంకాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్న తప్పుడు అభిప్రాయాన్ని కల్పిస్తోంది. వృద్ధిలో ఈ సంవత్సరం రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలలో 3వ స్థానంలో ఉ ందని మీ ప్రభుత్వం చెప్పుకుంటోంది. అయితే మీ



ప్రభుత్వం తరపున మీరు ఇస్తున్న అంకెలు, గణాంకాలు ఏ స్వతంత్ర సంస్థ విడుదల చేసినవి కావు. ఇవన్నీ చంద్రబాబు కార్యాలయం తయారు చేసిన గణాంకాలు, కాకిలెక్కలు. ఈ గణాంకాలు నిజమైతే, అదే స్థాయిలో ప్రభుత్వ ఆదాయాల్లో కూడా వృద్ధి కనిపించాలి. ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి 9 నెలలకు సంబంధించి విడుదలచేసిన గణాంకాలు చూస్తే ఈ విషయం చాలా స్పష్టంగా వెల్లడి అవుతోంది. మీరు చెప్పుకుంటున్నట్టుగా 'విజనరీ నాయకత్వం' కింద తయారుచేసిన కల్పిత గణాంకాల వల్ల మాత్రమే ఇది సాధ్యమైంది. దీంతోపాటు ఈ ఆర్థిక సంవత్సరపు మొదటి 9 నెలలకు సంబంధించి 23 రాష్ట్రాలకు వచ్చిన ఆదాయాలకు సంబంధించిన ఖాతాలనుకూడా అంఉ అప్‌లోడ్ చేసింది. ఆ రాష్ట్రాలతో పోల్చి చూస్తే పన్ను ఆదాయ వృద్ధి విషయంలో ఆంధప్రదేశ్ పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని తెలుస్తోంది. 23 రాష్ట్రాలలో పన్ను ఆదాయ వృద్ధి విషయంలో ఆంధప్రదేశ్ 22వ స్థానంలో ఉంది ? అంటే కిందనుంచి రెండవ స్థానం. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ స్థూల పన్ను ఆదాయం అదే కాలంలో 9.64? పెరిగింది, కానీ ఆంధప్రదేశ్ పన్ను ఆదాయాలు కేవలం 1.97శాతం మాత్రమే పెరిగాయి. కానీ, మీరు ఆర్థిక రంగంలో ఆంధ్రప్రదేశ్ పనితీరు కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మించి ఉందని గొప్పలు చెప్పుకుంటున్నారు. బాధ్యత గల విపక్షంగా వాస్తవాలను మేం శాసన మండలిలో ప్రస్తావించినప్పుడు, రాష్ట్రం చూపుతున్న ఈ నిరాశాజనక ఆర్థిక పనితీరుపై ఒక ఆర్థిక మంత్రిగా మీరు ఆత్మపరిశీలన చేసుకోకుండా, మేం సభద్వారా ప్రజలముందు ఉంచిన ఈ గణాంకాలను ఎగతాళి చేస్తూ, వ్యంగ్యంతో వ్యాఖ్యలు చేయడం నిజంగా దురదృష్టకరం. ఇప్పుడు మేము జతపరిచిన అన్ని పత్రాలను మీరు పూర్తిగా పరిశీలించి, మేము చేసిన ఆరోపణలను ఖండించగలరా? అని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను. బాధ్యతగల పదవిలో ఉన్న వ్యక్తిగా మీరు ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని పోస్టులో పేర్కొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లోనూ ఎదగాలి

**వైసిపి అధ్యక్షులు జగన్**

**అమరావతి, మార్చి 7:** మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే వారు పురోగతి సాధించినట్లవుతుందని వైసిసి అధినేత జగన్ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉన్నప్పుడే కుటుంబం బావుంటుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో మహిళా సాధికారత కోసం పనిచేశామని, వారిని ప్రోత్సహించామని, 32కుపైగా పథకాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని తెలిపారు.



# తిరుమల లడ్డూపై పదేపదే అవాస్తవాలు

**చంద్రబాబు కుట్ర రాజకీయాలు**

**జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే విమర్శలు**

**వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి**




**అమరావతి, మార్చి 7:** వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారని చంద్రబాబు పదేపదే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, కెమికల్ కలిపారని దుష్ప్రచారం చేశారు. వైఎస్సార్సీపీని రాజకీయంగా దెబ్బతీయాలని చంద్రబాబు ఎ÷-లాన్. వైఎస్సార్‌సీపీ హయాంలో క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌ను తీసుకొచ్చాం. మార్కెట్లో ఫిబ్రవరి 24న కేజీ హెరిటేజ్ నెయ్యి రూ.541 ఉంది. అదే రోజు మార్కెట్‌లో ఇందాపూర్ నెయ్యి రూ.578గా ఉంది. కేజీ అమూల్ నెయ్యిని రూ.525కే ఇస్తున్నారు' అని సజ్జల తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూలో జంతు కొవ్వు కలవలేదని కేంద్ర దర్యాప్తు బృందం ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సుప్రీంకోర్టు తెలిపిందని అన్నారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని చెప్పిన తర్వాత కూడా సీఎం, డిప్యూటీ సీఎం, చివరికి హోం మంత్రి కూడా దిగజారి మాట్లాడుతున్నారని చెప్పారు. వారి తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో కూటమి నేతలు లేనిపోనివన్నీ మాట్లాడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కూటమి నేతలు భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దు. లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేయడానికి కులాల ప్రస్థావన తీసుకురాకూడదు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు పెట్టినా కూటమిని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాజకీయాల్లో ఉన్నారు.. ప్రజలకు మంచి చేయండి.. అని అన్నారు.

# పరిశోధనలు సమాజ వికాసానికే కావాలి

**గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్**

**పద్మావతి మహిళా వర్సిటీ 22వ స్నాతకోత్సవం క్షిపణి శాస్త్రవేత్త శశికళ సిన్హాకు గౌరవ డాక్టరేట్ ప్రదానం**




**తిరుపతి, మార్చి 7:** విశ్వవిద్యాలయాల్లో జరిగే పరిశోధనలు కేవలం ప్రయోగశాలలకే పరిమితం కాకుండా, సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. శనివారం తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శాస్త్ర సాంకేతిక రంగంలో విశేష సేవలు అందించిన ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త శశికళ సిన్హాకు ఈ సందర్భంగా గవర్నర్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ వేడుకలో భాగంగా విశ్వవిద్యాలయంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 102 మంది విద్యార్థులకు బంగారు పతకాలను, మరికొందరికి నగదు బహుమతులను అందజేశారు. మొత్తం 2,591 మంది విద్యార్థులకు పీహెచ్‌డీ, ఎంఫిల్, పీజీ డిగ్రీలను ప్రదానం చేశారు. చదువుకున్న మహిళలు కేవలం తమ కుటుంబాలకే కాకుండా దేశ ఆర్థిక పురోగతికి, సామాజిక స్థిరత్వానికి ప్రధాన కారణమవుతారని గవర్నర్ పేర్కొన్నారు. విద్య అనేది కేవలం ఉద్యోగ అవకాశాలకే కాకుండా బాధ్యతను, లక్ష్య నిర్దేశాన్ని ఇస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. పద్మావతి విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధనలు ఇప్పటికే అనేక జాతీయ సంస్థలకు ఉపయోగకరంగా ఉ ఒడటం అభినందనీయమని గవర్నర్ కొనియాడారు. తన ప్రసంగం ముగింపులో 'దేవి మహత్యం'లోని శ్లోకాలను పఠించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సతీమణి సమీరా నజీర్, తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ, నగరపాలక సంస్థ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే, వివిధ విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీశైలంలో శృంగేరి పీఠాధిపతి

**శ్రీశైలం, మార్చి 6:** శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురు విధుశేఖర భారతీ మహాస్వామి శ్రీశైలానికి శనివారం రాత్రి వచ్చారు. సాక్షి గణపతిని దర్శించుకున్నారు. ముందుగా ఈవో శ్రీనివాసరావు, అధికారులు, అర్చక వేదపండితులు ఘనంగా స్వాగతం పలికారు. పీఠాధిపతి ఆదివారం పాలధార పంచధార క్షేత్రంలో శారదాదేవి అమ్మవారు, ఆదిశంకరాచార్యుల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొననున్నారు.

## సెక్స్ రాకెట్ ముఠా లిస్టు ఇరాన్ దగ్గర ఉంది

**నితీష్‌ను మింగినట్లే చంద్రబాబును బీజేపీ మింగబోతుంది**

**కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్**



**కడప, మార్చి 7 :** సెక్స్ రాకెట్ ముఠా లిస్టు ఇరాన్ దగ్గర ఉ ఒదని, ఆ లిస్టు బయటపడుతుందని దేశాధినేతలు భయపడుతున్నారని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ విమర్శించారు. ఈ మధ్యకాలంలో ప్రపంచంలో ఉన్న దేశాధినేతలు పొరపాట్లు చేయడం ప్రారంభించారని, సెక్స్ రాకెట్‌లో ఇరుక్కుపోయారని, ఎప్‌స్టీన్ అనే వ్యక్తి ఒక సెక్స్ బ్రోకరని, దేశాధినేతలకు ఉన్న వ్యక్తిగత బలహీనతలను ఆసరాగా చేసుకుని వాడుకున్నాడని అన్నారు. శనివారం కడప ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతికొద్ది రోజుల్లో ఆర్థిక మాంద్యం రాబోతోందని, రూపాయి విలువ పడిపోతుందని పేర్కొన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పోతాయని, నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ కాలం వరకూ భారతదేశం హుందాగా ఉందని అన్నారు. రష్యా నుంచి 30 రోజుల పాటు చమురు దిగుమతి చేసుకునేందుకు అమెరికా ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి రావడాన్ని బట్టి ఎన్‌డిఎ ప్రభుత్వం ట్రంప్‌కి ఎంతలా సరెండర్ అయిందో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. నితీష్ కుమార్ బీజేపీ ప్రభుత్వానికి లంగిపోయారని, బీజేపీ, ఉత్తరప్రదేశ్‌ను ఎలా కబళించిందో బిహార్‌ను కూడా అలాగే మింగేయబోతోందని అన్నారు. నితీష్‌ను మింగినట్లే చంద్రబాబును కూడా బిజెపి మింగబోతోందని విమర్శించారు.

# జగన్ మద్య నిషేధం వెనక అసలు కథ ఇదేనా

**ఆంగ్ల పత్రిక కథనాన్ని కోట్ చేసిన లోకేశ్**



**అమరావతి,మార్చి 7:** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి , గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నారా లోకేశ్ మరోసారి విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వం ఇచ్చిన మద్య నిషేధం హామీ గురించి ప్రస్తావిస్తూ.. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మంత్రి లోకేశ్ సంచలన పోస్ట్ చేశారు. ఒక ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని తన ట్వీట్‌కు అటాచ్ చేసిన మంత్రి.. 2019 ఎన్నికల్లో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక ఇదే నిజమైన స్టోరీనా అంటూ వ్యాఖ్యలు చేశారు.'ప్రతి నెలా రూ.100 కోట్లు కిక్‌బ్యాగ్స్, రూ.3,500 కోట్లు మనీ లాండరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెలికి తీసిన రూ.1,048 కోట్ల లావాదేవీల జాడ ఎక్కడ' అని ప్రశ్నించారు. ఒక ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని తన ట్వీట్‌కు అటాచ్ చేసిన లోకేశ్... '2019 ఎన్నికల్లో జగన్ మీరు ఇచ్చిన మద్య నిషేధం హామీ వెనుక ఇదే నిజమైన స్టోరీనా. మీరు మద్య నిషేధం గురించి ప్రసంగిస్తూ ఉండగానే ఆంధప్రదేశ్‌లో అక్రమ మద్యం వేలాది కుటుంబాలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నాశనం చేసింది. ఇదే టైంలో మీ అనుచరుల జేబులు వేల కోట్ల రూపాయలతో నిండిపోయాయి. ఏపీ ప్రజలకు మీరు సమాధానం చెబుతారా? లేక మౌనంగా ఉండడమే మంచిదని అనుకుంటున్నారా?' అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు.

## కల్తీపాల ఘటనలో మరొకరు మృతి

**11కు మృతుల సంఖ్య**

**తొమ్మిది మందికి వెంటిలేటర్లపై చికిత్స**

**రాజమహేంద్రవరం, మార్చి 7 :** తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో సంచలనం సృష్టించిన కల్తీ పాల సంఘటనలో శనివారం మరొకరు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 11కు చేరింది. రాజమహేంద్రవరంలోని ఆర్‌టీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ఆనాల ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న బళ్ల అనంతలక్ష్మి (72) కల్తీపాల ఘటనలో గత నెల 17వ తేదీ నుంచి చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించారు. ఇదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న ఇద్దరు కల్తీపాల సంఘటనలో పది రోజుల క్రితం మృతి చెందారు. అనంతలక్ష్మి మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. మరో తొమ్మిది మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.




## కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్‌రెడ్డికి చుక్కెదురు

**ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు**

**అమరావతి, మార్చి 7:** కల్తీ నెయ్యి కేసులో నిందితుడిగా ఉన్న టీటీడీలో డెయిరీ నిపుణుడు విజయభాస్కర్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట దక్కలేదు. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు పూర్తయి ప్రాథమిక చార్జ్ షీట్ దాఖలు చేయడంతో బెయిల్ ఇవ్వాలని మోహన్ రెడ్డి వాదించారు. హవాలా మార్గంలో పిటిషనర్‌కు 75 లక్షల రూపాయలు అందాయని సీబీఐ తరఫు న్యాయవాది సురేష్ కుమార్ కోర్టుకు వివరించారు. కాగా, సికింద్రాబాద్‌కు చెందిన విజయభాస్కర్‌రెడ్డిని టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితుడిగా(ఏ34) చేరుస్తూ గత నవంబరు 23న నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ మెమో దాఖలు చేసింది. అర్హత లేని డెయిరీలకు సహకరించడం ద్వారా ఆయా సంస్థల నుంచి ఆయన భారీగా లబ్ది పొందారని సిట్ తెలిపింది. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డెయిరీ ఎండీ జగ్‌మోహన్ గుప్తా నుంచి రూ.2.50లక్షలు లంచంగా తీసుకున్నారని వెల్లడించింది. ఆల్ఫా డెయిరీ ప్రతినిధుల నుంచి 8 గ్రాముల గోల్డ్ కాయిన్.. వైష్ణవి, భోలేబాబా, మాల్‌గంగా, ప్రీమియర్ ఫుడ్స్ తదితర డెయిరీల నుంచి హైదరాబాద్‌లోని హవాలా ఏజంట్ ద్వారా మొత్తం రూ.83 లక్షలు లంచంగా తీసుకున్నారని ఆరోపించింది.

## పాలల్లో విష రసాయనాలు మిళితం

**ఎంసీల్ పూత కారణంగా రసాయనాల ఉత్పత్తి**

**అవి పాలల్లో కలవడంతో విషపూర్తింగా మార్పు**

**ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు వెల్లడి**



**అమరావతి, మార్చి 7:** రాజమండ్రిలో కల్తీ పాల మరణాలపై ఫోరెన్సిక్ ల్యాబ్ సంచలన విషయాలు వెల్లడించింది. ఈ కేసులో ఐదుగురి మరణాలకు సంబంధించిన ల్యాబ్‌ల నుంచి వచ్చిన తుది రిపోర్టును శనివారం అధికారులు వెల్లడించారు. ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం.. పాల వ్యాపారి సరఫరా చేసిన పాలలో 'విషపూరిత కెమికల్ కలిసినట్లు నిర్ధారణ అయ్యింది. రసాయనాలు కలిసిన కల్తీ పాలను తాగడం వల్ల బాధితుల కిడ్నీలు పూర్తిగా దెబ్బతిని వారు మరణించినట్లు అధికారులు వెల్లడించారు. కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన అడ్డాల గణెళిశ్వరరావు 'వరలక్ష్మి పాల కేంద్రం' పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పాలను నిల్వ చేసే ఫ్రీజర్ లీక్ అవ్వడంతో, ఆ ప్రదేశంలో ఎం-సీల్ తో అతికించాడు. అయితే, గత నెల 15వ తేదీన పాల కేంద్రంలోని పాలు చేదుగా ఉన్నాయని కొంతమంది ఖాతాదారులు ఫిర్యాదు చేసినప్పటికీ, వ్యాపారి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మరుసటి రోజు కూడా అవే పాలను రాజమండ్రిలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేశాడు. ఫ్రీజర్ నుంచి లీక్ అయిన రసాయనాలు పాలలో కలవడం వల్లే అవి విషతుల్యంగా మారినట్టు దర్యాప్తులో తేలింది. పోలీసులు అక్కడ ఉన్న ఫ్రిజర్‌తో పాటు ఇతర పదార్థాలను స్వాధీనం చేసుకొని ల్యాబ్‌కు పంపగా ఈ షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. గత నెల 16న ఈ కల్తీ పాలు సేవించి అస్వస్థతకు గురైన 20 మందిలో ఇప్పటి వరకు 10 మంది మరణించారు. మిగిలిన 10 మంది ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దారుణానికి బాధ్యుడైన అడ్డాల గణెళిశ్వరరావును పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆయనపై 9 కేసులు నమోదయ్యాయి. డీఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది.

## డ్రైవర్ హత్య కేసులో కీలక పరిణామం

**అనంతబాబు భార్యకు నాన్‌బెయిలబుల్ వారంట్**

**కాకినాడ, మార్చి 7:** డ్రైవర్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ అనంత బాబు భార్య అనంత లక్ష్మీ దుర్గపై జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఈ ఆదేశాలు జారీ చేశారు. కేసుకు సంబంధించి కోర్టు ముందు హాజరు కాకపోవడంతో అనంత లక్ష్మీ దుర్గపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం అనంత లక్ష్మీ దుర్గ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆమెను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో ఆయన భార్య అనంత లక్ష్మీదుర్గ అలియాస్ రోజా పాత్ర ఉందని పోలీసులు పేర్కొంటూ అనుబంధ చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేసిన విషయం విదితమే.. దీంతో ఆమెను ఈ కేసులో ఏ-2గా చేర్చిన పోలీసులు అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. డ్రైవర్ సుబ్రమణ్యం హత్యలో అనంత లక్ష్మీదుర్గ ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు కీలక ఆధారాలను కూడా అనుబంధ చార్జిషీట్‌కు జత చేశారు. ప్రస్తుతం ఆమె పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు ఆమె కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఈ డ్రైవర్ హత్య కేసు అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. ప్రారంభ దర్యాప్తులో అనంతబాబును మాత్రమే ప్రధాన నిందితుడిగా చేర్చినప్పటికీ, తర్వాతి దర్యాప్తులో ఆయన భార్య పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఆ సమయంలో ఆమె పేరు ఎఫ్ఐఆర్ లేదా చార్జిషీట్‌లో చేర్చలేదు. ఇప్పుడు అనంత లక్ష్మీదుర్గపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేయడం ఆసక్తికరంగా మారింది..

## బ్యాట్ మెంట్ క్రీడలో ప్రతిభ కనబర్చిన శశిధర్ ను సన్మానించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి మార్చి07( సమయం న్యూస్). :** అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించిన విద్యార్థిని సన్మానించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్లో బాన్సువాడ గ్రామానికి చెందిన విద్యార్థి శశిధర్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సన్మానించారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో ప్రతిభ కనబరుస్తున్న శశిధర్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ చాటుకున్నాడన్నారు. ఇప్పటివరకు శశిధర్ 15 సార్లు రాష్ట్ర స్థాయి పోటీలలో, 7 సార్లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఇటీవల 14.02.2026 నుండి 19.02.2026 వరకు ఇండోనేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్‌లో ఇండియా జట్టు తరుపున పాల్గొని బంగారు పతకం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచాడనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశిధర్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో ప్రపంచ స్థాయిలో కూడా రాణించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు లోయపల్లి చిన్న నర్సింగ్ రావు ,, కార్యదర్శి కృష్ణమూర్తి , నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కోశాధికారి రాజేశ్వర్ , జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ , శశిధర్ తండ్రి శివ రాజులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ



**కామారెడ్డి మార్చి07( సమయం న్యూస్).** నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భిక్కనూర్ లక్ష్మీ, చిట్యాల రాజమణిలకు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు , వస్త్రాలు అందజేశారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కతో ఫోన్ ద్వారా మాట్లాడించి, లబ్ధిదారులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర సమయంలో కూలిపోయిన ఇళ్లను చూసి చలించిపోయి అధికారంలోకి రాగానే ఇళ్లను నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేయించడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లను కూడా త్వరలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, గ్రామ సర్పంచ్ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్, మున్సిపల్ ఛైర్మన్ ఇప్ప ఉమారాణి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల మార్చి 7( సమయం న్యూస్) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 17, 31, 32, 33 వార్డులలో చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజులకార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తిచేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యనుపెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. 17వ వార్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం రాంనగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.

- మహిళలకు గౌరవం మరియు సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS



**వికారాబాద్, మార్చి,07(సమయం న్యూస్) :** నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ,ఐపిఎస్ జిల్లా లోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి సంధార్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు గౌరవం మరియు సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు మరియు రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్పీ అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మరింత మంది మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల మరియు సంకల్పంతో ముందుకు రావాలని ఎస్పీ ఆకాంక్షించారు. మహిళల భద్రత మరియు రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ భరోసా ఇచ్చారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాల్లో షీ టీమ్, కళ జాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలు తమ హక్కులు, చట్టాలు మరియు భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు. ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

## జిల్లాలో గర్భస్థ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగాలి

- రోగులకు ఓపికగా మెరుగైన వైద్యం అందిస్తూ వారికి భరోసా ఇవ్వాలని
- జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.



**చేర్యాల మార్చి07( సమయం న్యూస్). :** చేర్యాల పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....సామాజిక ఆరోగ్య కేంద్రం లోపల అన్ని గదులు తనికి చేశారు. ఇప్పటివరకు ఎంత ఓపి చూశారని మెడికల్ ఆఫీసర్ ఆరా తీశారు. వైద్య పరికరాలు మందులు సమకూర్చుకుని రోగులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సమయవేళలు పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఓపి వార్డు మరియు గర్భస్థ మహిళల వార్డులలో మహిళలతో మాట్లాడారు. ఆసుపత్రిలో వైద్యం ఎలా ఉంది డాక్టర్లు ఎలా చూస్తున్నారు అని అడగ్గా బాగానే ఉందని డాక్టర్లు నర్సులు బాగా రెస్పాండ్ అవుతున్నారని రోగులు కలెక్టర్ కి తెలిపారు. పట్టణ పరిధిలోని గ్రామాల్లోని గర్భస్థ మహిళల ఆరోగ్య స్థితి గతులను పర్యవేక్షణ చెయ్యాలని ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలో ప్రసవం చేసుకోవాలని ప్రైవేట్ ఆసుపత్రికి ఒక్క మహిళ కూడా వెళ్లకుండా పని చెయ్యాలని మెడికల్ ఆఫీసర్ మరియు ఏ ఎన్ ఎం లను ఆదేశించారు. అన్ని జిల్లా జనరల్ ఆసుపత్రులలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ డాక్టర్ మరియు సిబ్బంది పైన యాక్షన్ తీసుకోవాల్సిందిగా డిఎంఅండ్‌ఎచ్‌ఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**అదిలాబాద్ మార్చి07) సమయం న్యూస్). :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళా ఉద్యోగుల కోసం నిర్వహించిన వివిధ క్రీడా పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా ఉద్యోగాలకు రన్నింగ్ రేస్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ వంటి వివిధ రకాల క్రీడలను పోటీలు నిర్వహించడం జరుగుతుందని, విద్యాశాఖ, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ, వివిధ విభాగాల నుంచి మహిళా ఉద్యోగులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్టేడియం వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళా దినోత్సవ నిర్వహించే వేడుకల్లో బహుమతులు అందజేస్తామని వివరించారు. అనంతరం సీఎం కప్ పోటీలలో గెలుపొందిన విజేతలను




కలెక్టర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మెడల్స్ తో సత్క రించారు. ఈ పోటీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మహిళా ఉద్యోగు లతో కలిసి వివిధ క్రీడల్లో పాల్గొని వారిని ఉత్సాహ పరిచారు. జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ రాజు, డి.వై.ఎస్.ఓ. శ్రీనివాస్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వార్డ్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అవగాహన కల్పన.

**నిర్మల్ మార్చి07( సమయం న్యూస్) :** ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు శనివారం, పట్టణంలోని హోటల్ మారుతి ఇన్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం గురించి వివరాలను లబ్ధిదారులకు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రుణాల పథకాలు అన్నిటిని అర్హులైన వారు సద్వినియోగపరుచుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఉన్నతికి ఎన్నో రకాలైన పథకాలను అమలుపరుస్తున్నాయని అన్నారు. పేద ప్రజలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో ఎదిగేలా ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని చెప్పారు. ఈ పథకాల ద్వారా లబ్ధిదారులు ఉపాధి పొందడమే కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించేలా ఎదుగుతారని తెలిపారు. ప్రభుత్వాలు అందించే పథకాలకు సంబంధించి అవసరమైన మెలుకువలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇండియన్ పోస్ట్స్ మేనేజర్ వీరస్వామి, పోస్టల్ ఇన్స్ పెక్టర్ రాజేంద్ర యాదవ్,



స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మేనేజర్ దినేష్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

● 2 కే రన్ లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, మేయర్




**నిజామాబాద్, మార్చి 07( సమయం న్యూస్).** అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నగరంలో 2 కే రన్ నిర్వహించారు. కంటేశ్వర్ బైపాస్ రోడ్డు నుంచి చేపట్టిన ఈ పరుగును కలెక్టర్ ఇలా త్రిపాఠి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ ఉమారాణి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. కంటేశ్వర్ బైపాస్ నుండి ప్రధాన మార్గాల మీదుగా పాత ఆర్డీఓ కార్యాలయం వరకు 2 కే రన్ కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు. అంకిత భావం, చిత్తశుద్ధితో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో పాల్గొనే అధికారులు, సిబ్బందిని గుర్తించి ఉత్తమ అవార్డులు అందజేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. వివిధ వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున మేలు చేకూరేలా సమర్థవంతంగా కార్యక్రమాలు అమలు చేయాలని, అందరినీ భాగస్వాములు చేయాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు మంచి పేరు తేవాలన్నారు. వైద్య శాఖతో సమన్వయం చేసుకుని మహిళలు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా, 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం హెచ్.పీ.వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్మికులకు ప్రయోజనం చేకూరేలా, వారి న్యాయమైన కోర్కెలు పరిష్కారం అయ్యేలా తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఆయా శాఖల వారీగా విస్తృత స్థాయిలో అమలు చేస్తూ నగర అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సదుపాయాలు మెరుగుపర్చేందుకు ప్రగతి ప్రణాళిక ఎంతో చక్కటి కార్యక్రమమని, అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించి చక్కటి పేరు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవి బాబు, తహసీల్దార్ విజయ్ కాంత్ రావు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నిరోధానికి సాలూర వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు

● కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన టీ.జి.ఎం.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా




**నిజామాబాద్, మార్చి 07( సమయం న్యూస్).** పొరుగు రాష్ట్రాల నుండి ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అడ్డుకునేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ పకడ్బందీ చర్యలు చేపట్టింది. నిజామాబాద్ జిల్లా సరిహద్దులోని సాలూర వద్ద టీ.జీ.ఎం.డీ.సీ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ ను నెలకొల్పారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా చెక్ పోస్ట్ ను శనివారం లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ చెక్ పోస్ట్ వద్ద వేయింగ్ మెషిన్ తో ఇసుక వాహనాల తనిఖీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. తద్వారా అక్రమ ఇసుక రవాణాతో పాటు, ఓవర్ లోడింగ్ ను సైతం నిరోధించేందుకు ఆస్కారం కలిగిందని ఎం.డీ భవేష్ మిశ్రా ఈ సందర్భంగా వెల్లడించారు. ఆన్లైన్ లో బుకింగ్ చేసుకుని మహారాష్ట్ర నుండి నిర్ణీత పరిమాణంలో నిబంధనలకు అనుగుణంగా ఇసుకను తరలించవచ్చని, అయితే సాలూర చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. ఇదివరకు చెక్ పోస్ట్ లేకపోవడం వల్ల ఇసుక రవాణా విషయంలో పలు అక్రమాలు జరిగేవని, ఈసారి అలాంటి వాటికి ఆస్కారం లేకుండా రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన సాలూర వద్ద జిల్లా యంత్రాంగం సహకారంతో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడంతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుందని తెలిపారు. అంతేకాకుండా ఓవర్ లోడ్ సమస్యను నిరోధించడం ద్వారా రోడ్లు చెడిపోకుండా, రోడ్డు ప్రమాద సంఘటనలు జరుగకుండా నిలువరించవచ్చని అన్నారు. అదేవిధంగా నిజామాబాద్ కు సమీపంలోనే మహారాష్ట్ర ఇసుక క్వారీలు ఉన్నందున ఇసుక అవసరమైన వారికి తక్కువ ధరకే ఇసుక లభ్యం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంజీరాలో ఇసుక తవ్వకాలకు సంబంధించి సరిహద్దు సమస్య తలెత్తకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో పకడ్బందీ చర్యలు తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ భూభాగాన్ని గుర్తిస్తూ స్పష్టంగా సరిహద్దులు ఏర్పాటు చేశామని అన్నారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని, ఇటీవల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలోనూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని ఆదేశించడం జరిగిందని గుర్తు చేశారు. ఇసుక తవ్వకం, రవాణాలో పారదర్శకత కోసం ప్రభుత్వం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటికే నిజామాబాద్ సహా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని ఎం.డీ భవేష్ మిశ్రా గుర్తు చేశారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చెక్ పోస్ట్ నిర్వహణ సజావుగా జరగాలని, గట్టి నిఘాను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏ.డీ సంజయ్, ల్యాండ్ అండ్ సర్వే ఏ.డీ అశోక్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభం

● సుజాతనగర్ పీహెచ్‌సీలో వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

● ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.

● ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు : జిల్లా కలెక్టర్ అంకిత్



**సుజాత నగర్ మార్చి07( సమయం న్యూస్). :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్ వైద్యులు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు ఈ వైద్య శిబిరాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు శిబిరాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రక్తపరీక్షలు, కీళ్ల సమస్యలకు సంబంధించిన పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు వంటి ఆరోగ్య పరీక్షలను ప్రజలు చేయించుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. అవసరమైతే రోగులను కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి అక్కడ అందుబాటులో ఉన్న అన్ని ప్రధాన పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్, ఎక్స్-రే వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నందున అవసరమైన వారికి అక్కడ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలను దశల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు సుజాతనగర్, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిరోజు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చొప్పున ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, డెంటల్, ఆప్తమాలజీ వంటి ఆరు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు అవసరమైతే మెరుగైన చికిత్స కోసం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు ఈ సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, తాసిల్దార్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ రమేష్, ఎంపీడీవో భారతి సంబంధిత శాఖల అధికారులు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ హెల్త్ క్యాంప్ లో 311మందిని పరీక్షించడం జరిగింది.

● ఇందులో అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది..

● వైద్యాధికారి డాక్టర్ అమూల్య ప్రియదర్శిని





**దౌల్తాబాద్ మండలం, మార్చి,07(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన హెల్త్ క్యాంప్ లో 311 మందిని పరీక్షించడం జరిగిందని,ాంజ వైద్యాధికారి డాక్టర్ అమూల్య ప్రియదర్శిని తెలిపారు ఇందులో అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు. ఇట్టి క్యాంప్ లో డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాము, డాక్టర్ సుమయ్య, మరియు సూపర్ వైజర్ రఫీ పాల్గొన్నారు.

# సి పి ఎస్ ఉద్యోగుల వివరాలు డిమాగ్రాపిక్ లో నమోదు చేయండి.

● జిల్లా ట్రెజరీ అధికారి శ్రీమతి సరోజ.

**నిర్మల్ మార్చి07( సమయం న్యూస్) :** నిర్మల్ జిల్లాలోని డీడీవో లందరికి తెలియపరుచునది ఏమనగా తమ పరిధి లో గల సీపీఎస్ ఉద్యోగుల యొక్క డెమోగ్రాఫిక్ డిటైల్స్ లో మొబైల్ నెంబర్,పాన్ కార్డ్ నెంబర్ బ్యాంకు అకౌంట్ ,నామినీ వివరాలు మొదలగునవి సరిగా ఉన్నాయా లేదా సరిచూసుకుని డీడీవో లాగిన్ లోనే ఈ వెసులుబాటు ను కల్పించారని నిర్మల్ జిల్లా డీటీఓ సరోజ గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు..పై వివరాల కోసం సంబంధిత డీడీఓ జ=ూ చీూఖూ జూతీశేముఖఅ ంటీవ లోకి వెళ్లి యూసర్ ఐడి ఎశీఇ లో డీడీఓ రిజిస్ట్రేషన్ నంబర్ తో రెండు సున్నాలు (0 0) జోడించి పాస్ వర్డ్ రీసెట్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు.ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత ట్రెజరీ అధికారులను సంప్రదించి పరిష్కరించు కోవాలని కోరుతున్నారు



నిర్మల్ జిల్లాలోని డీడీవో లందరికి తెలియపరుచునది ఏమనగా తమ పరిధి లో గల సీపీఎస్ ఉద్యోగుల యొక్క డెమోగ్రాఫిక్ డిటైల్స్ లో మొబైల్ నెంబర్,పాన్ కార్డ్ నెంబర్ బ్యాంకు అకౌంట్ ,నామినీ వివరాలు మొదలగునవి సరిగా ఉన్నాయా లేదా సరిచూసుకుని డీడీవో లాగిన్ లోనే ఈ వెసులుబాటు ను కల్పించారని నిర్మల్ జిల్లా డీటీఓ సరోజ గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు..పై వివరాల కోసం సంబంధిత డీడీఓ జ=ూ చీూఖూ జూతీశేముఖఅ ంటీవ లోకి వెళ్లి యూసర్ ఐడి ఎశీఇ లో డీడీఓ రిజిస్ట్రేషన్ నంబర్ తో రెండు సున్నాలు (0 0) జోడించి పాస్ వర్డ్ రీసెట్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు.ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత ట్రెజరీ అధికారులను సంప్రదించి పరిష్కరించు కోవాలని కోరుతున్నారు

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

● కొడంగల్ మున్సిపాలిలోని శాంతినగర్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

● తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు





**కొడంగల్ మున్సిపల్, మార్చి,07(సమయం న్యూస్) :** ప్రజా పలాన – ప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం కోడంగల్ మునిసిపాలిటీలో శాంతినగర్ వాటర్ ట్యాంక్ దగ్గర స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడంజరిగింది.మరియు మహిళ దినోవత్సవము పురస్కరించుకొని మున్సిపల్ మహిళ పారిశుధ్య కార్మికులకు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చెర్మెన్ నందారం ప్రశాంత్, జెడ్పి సీఈఓ సుదీర్ కుమార్,(గ్రాజజూ), కడా స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, వైస్ చైర్పర్సన్ ,శంకర్ నాయక్ , మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, కమిషనర్ బి.బలరాం నాయక్,తహేసిల్దార్ రాంబాబు, ఎంపీడీఓ ఉషశ్రీ, ఎంఇఓ రాంరెడ్డి, మున్సిపల్ సిబ్బంది,ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాల సాధనకు నిరంతరం శ్రమించాలి

● పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.




**సంగారెడ్డి, మార్చి 07( సమయం న్యూస్). :** ఐదు నెలల శిక్షణలో పొందిన నైపుణ్యాలను ఆసరాగా చేసుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. శనివారం సంగారెడ్డి లోని బీసీ స్టడీ సర్కిల్ లో సివిల్స్, గ్రూప్స్, ఆర్ఆర్బీ, బ్యాంకింగ్ పరీక్షలకు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు తన నిధులతో ఉచితంగా స్టడీ మెటీరియల్ ను కలెక్టర్ అందజేశారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నోటిఫికేషన్లు ఇప్పుడు వస్తాయో తెలియదు ,కాబట్టి విద్యార్థులు శిక్షణలో పొందిన జ్ఞానానికి అదనపు జ్ఞాన సముపార్జన కోసం స్టడీ మెటీరియల్ దోహదం చేస్తుందన్నారు. తమ సమయాన్ని వృధా చేయకుండా నోటిఫికేషన్ వచ్చిన ప్రతి పరీక్ష కు హాజరై తమ జ్ఞానాన్ని పెంపొందించుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వేకు రైతులు సహకరించాలి

● ఏడి సుదర్శన్.



**రాయపోల్, మార్చి 7:**సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం చిన్న మాసంపల్లి గ్రామాన్ని భూ రీసర్వే కార్యక్రమం కోసం పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసినట్లు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ఆర్. సుదర్శన్ తెలిపారు. శనివారం గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.భూములపై వివాదాలు లేకుండా స్పష్టమైన రికార్డులు ఉండేలా చేయడానికి ప్రభుత్వం భూ రీసర్వే చేపట్టిందన్నారు.రీసర్వే నిర్వహించడం వల్ల ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్ సిద్ధమవుతుందని, దీంతో భూసమస్యలు తలెత్తకుండా ఉంటాయని వివరించారు.సర్వే ప్రక్రియ సక్రమంగా పూర్తయ్యేందుకు గ్రామంలోని రైతులందరూ అధికారులకు సహకరించాలని కోరారు. అధికారులు భూముల కొలతలు తీసే సమయంలో రైతులు తమకు సంబంధించిన పత్రాలు తీసుకువచ్చి సహకరించాలన్నారు. రైతుల సహకారంతో రీ సర్వే త్వరగా పూర్తి చేయగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల పోరం మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ నర్సింహ రెడ్డి,ఉపసర్పంచ్ భారతమ్మ, డీఐ శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ రాజేష్, ఆర్ఐ రాజమల్లు, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, సర్వేయర్ సిద్దార్థ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంలు

● గోదం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

● స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి



**నారాయణపేట, మార్చి,07(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాములోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదాం తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ వెల్లడించారు. అందులో భాగంగానే శనివారం గోదాంలోని ఈవీఎంలను చెక్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా గోదాం వద్ద ఉన్న సిబ్బంది హాజరు తీరు పై ఆయన ఆరా తీశారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డిఓ రామచంద్రనాయక్,తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు జయసుధ, రాణి దేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమీకృత వ్యవసాయం పై రైతులకు అవగాహన సదస్సు



**రాయపోల్, మార్చి 7:** మండల కేంద్రం రాయపోల్ రైతు వేదికలో వ్యవసాయం సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మా) ఆధ్వర్యంలో రైతులకు సమీకృత వ్యవసాయం పై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి,. గజ్వేల్ ఏ డి ఏ బాబు నాయక్,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుండి శాస్త్రవేత్తలు హాజరై రైతులకు పంటల సాగులో అనుసరించాల్సిన ఆధునిక పద్ధతులు, సమీకృత వ్యవసాయం ప్రాముఖ్యతపై వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పశుపోషణ,తోటల సాగు,చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలను కలిపి సాగు చేస్తే రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు.పంటలలో వ్యాధులు, పురుగుమందుల నియంత్రణతో పాటు ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచుకునే విధానాలపై రైతులకు సూచనలు ఇచ్చారు. సమీకృత వ్యవసాయం ద్వారా లాభాలు పొందాలని సూచించారు.రైతులు కొత్త సాంకేతిక పద్ధతులను అనుసరించి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని అన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, ఆత్మ చైర్మన్ మల్లారెడ్డి,బిటిఎం అశ్లేష, ఏఈవోలు ప్రవీణ్,రజిత,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డి గారిని కలిసిన భీమ్ భరత్ గారు



**చేవెళ్ల మార్చ్ 07:( సమయం న్యూస్) :** ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మరియు ఇటీవల భారత పార్లమెంట్ ఏగువ సభ అయిన రాజ్యసభ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గౌరవ శ్రీ వేం నరేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ తో పాటుగా పాల్గొన్న మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , నవాబ్ పేట మండలం అధ్యక్షులు వెంకటయ్య , బీసీ సెల్ అధ్యకులు శ్రీధర్ , పులుమామిడి గ్రామ సర్పంచ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య - మంచి ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య



**సంగారెడ్డి ,మార్చి 07 :** జాతీయ విద్యా విధానం--2020 లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య, వృత్తి ఆధారిత విద్య అందించాలి,కేంద్ర నోడల్ అధికారి అమన్ శర్మ అన్నారు . సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశమందిరంలో పీఎం శ్రీ పాఠశాలల అమలు పురోగతి పై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర నోడల్ అధికారి అమన్ శర్మ, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు , పి ఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర నోడల్ అధికారి అమన్ శర్మ మాటాడుతూ, జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగ్గా ఉన్నాయని ప్రశంసించారు. జాతీయ విద్యా విధానం--2020 లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య, వృత్తి ఆధారిత విద్య మరియు జీవిత నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమని కేంద్ర నోడల్ అధికారి పేర్కొన్నారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. .పీఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. అయితే విద్యార్థుల నేర్చుకునే స్థాయిలు ,విద్యా ఫలితాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా 10వ, 12వ తరగతి విద్యార్థుల ఫలితాలు మెరుగుపడేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 44 ప్రాథమిక పాఠశాలలు , ఉన్నత పాఠశాలలు మోడల్ స్కూల్స్ లలో పీఎం శ్రీ పథకం అమలు, అమలుచేయడం జరుగుతుందని , పీఎం శ్రీ పథకం అమలు, బడ్జెట్ వినియోగం, విద్యా కార్యక్రమాలు , మౌలిక వసతుల పురోగతి ని కేంద్ర నోడల్ అధికారికి , జిల్లా కలెక్టర్ కి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు వివరించారు . పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం మరియు అనుభవాత్మక అభ్యాసం పెరుగుతున్నట్లు తెలిపారు. టెలిస్కోపులు, డ్రోన్లు వంటి ఆధునిక పరికరాల వినియోగంతో విద్యార్థులకు కొత్త విద్యా అవకాశాలు కలుగుతున్నాయని డి ఇ ఓ వెల్లడించారు. ఈ బడ్జెట్ వినియోగం, విద్యా కార్యక్రమాలు పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధిపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం మరియు అనుభవాత్మక అభ్యాసం పెంపొందుతోందని వివరించారు. టెలిస్కోపులు, డ్రోన్లు వంటి ఆధునిక పరికరాల వినియోగంతో విద్యార్థులకు కొత్త విద్యా అవకాశాలు కలుగుతున్నాయని తెలిపారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో గ్రీవెన్స్ బాక్సులు ఏర్పాటు చేసి కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. అయితే పీఎం శ్రీ పథకం నిధులు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విడుదల చేస్తే పాఠశాలలు కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేయడం సాధ్యమౌతుందని ఉపాధ్యాయులు అధికారులు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం డిప్యూటీ డైరెక్టర్ జనార్ధన్ రావు, స్టేట్ అకాడమిక్ మానిటరింగ్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ జావిద్, సమగ్ర శిక్ష సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్లు బాలయ్య, వెంకటేశం, సునీత, కన్నా, తాజుద్దీన్, మాధవి తదితరులు మరియు పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్‌బీఎస్ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

● కుటుంబ పెద్ద మరణిస్తే రూ.20 వేల సహాయం

● ఎన్ ఎ బి ఎఫ్ పై విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ సూచన.

**సంగారెడ్డి, మార్చి 07 ( సమయం న్యూస్):** పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్ఎఫ్‌బీఎస్) పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వివరించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు, అవగాహన కార్యక్రమాలు, ప్రచార వాహనాల ద్వారా పథకం వివరాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ పథకం కింద కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తి మరణించినప్పుడు కుటుంబానికి ఒకసారి మాత్రమే రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేస్తారు. కుటుంబం బిలో పావర్టీ లైన్ (బీపీఎల్) కేటగిరీకి చెందినదై ఉండాలి. మరణించిన వ్యక్తి వయస్సు 18 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉండాలి. సహజ మరణం గానీ, ప్రమాదవశాత్తు మరణం గానీ జరిగినా ఈ పథకం వర్తిస్తుంది. ఈ ఆర్థిక సహాయం కుటుంబంలోని భార్య లేదా భర్త, చిన్న పిల్లలు, ఆధారపడిన తల్లిదండ్రులకు అందుతుంది. ఎంఆర్వో/తహసీల్దార్ కార్యాలయం ద్వారా దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులు అనుమతి ఇస్తారు. పథకం కోసం దరఖాస్తు చేసుకునే వారు మరణ ధ్రువీకరణ పత్రం, మరణించిన వ్యక్తి మరియు దరఖాస్తుదారుని ఆధార్ కార్డు, బీపీఎల్ లేదా రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన పేద కుటుంబాలకు ఈ పథకం గురించి అవగాహన కల్పించి వారికి ఆర్థిక సహాయం అందేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# మహిళా సమరానికి చట్టమే ఆయుధం

- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ 'న్యాయ చైతన్య' సదస్సు




**కరీంనగర్, మార్చి 07( సమయం న్యూస్).** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు స్థానిక అపూర్వ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. రాణి ఆదేశాలతో 'న్యాయ చైతన్య' సదస్సును నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు మరియు పానెల్ అడ్వకేట్ లు మాట్లాడుతూ ఆడపిల్లలకు కేవలం చదువు మాత్రమే కాదని తమను తాము రక్షించుకునే చట్టబలం కూడా ఉండాలని అన్నారు. వేధింపులను భరించడం అంటే నేరాన్ని ప్రోత్సహించడమేనని స్పష్టం చేశారు. నూతన భారతీయ న్యాయ సంహిత (దీచీూ) లోని కఠినమైన సెక్షన్లు నేరగాళ్ల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పెళ్లి పేరుతో మోసం చేసే సెక్షన్ 69, వేధించే సెక్షన్ 78 వంటివి మహిళల భద్రతకు కవచంగా ఉన్నాయని వివరించారు. ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా కేసు నమోదు చేసే 'జీరో ఎఫ్.ఐ.ఆర్' హక్కు గురించి బాధితులకు అందే ఆర్థిక పరిహారం, ఉచిత న్యాయవాది సదుపాయం గురించి తెలియపరిచారు. విద్యార్థినుల నుంచి విశేష స్పందన లభించింది. అపూర్వ కాలేజీ విద్యార్థినులందరూ ముక్తకంఠంతో మహిళా చైతన్య ప్రతిజ్ఞ చేస్తూ అన్యాయంపై గళమెత్తుతామని శపథం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సభ్యులు, పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్ర ప్రకాష్ రెడ్డి, ఏ. కిరణ్ కుమార్ , పానెల్ అడ్వకేట్ లు ఎస్వీఆర్ కృష్ణ, బొజ్జ శ్రీలక్ష్మి, బాశెట్టి సమతా రాణి, నాజియా కుతీజా, తిరుమణి అశ్విని, బలుసుల శాంతి కుమార్ లతో పాటు కళాశాల చైర్మన్ పి. వేణు, ప్రిన్సిపాల్ కే. మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ రాధికా,అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం మహిళా పానెల్ అడ్వకేట్ లకు, కళాశాలలోని 5 మంది ఉత్తమ విద్యార్థినులకు, ముగ్గురు మహిళా అధ్యాపకులకు, ఇద్దరూ మహిళ స్వీపర్లకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా శాలువాలతో సత్కరించి అభినందనలు.

# తిరుమల తిరుపతి దేవస్థాననికి పాదయాత్రగా వెళ్లిన లక్ష్మీపల్లి గ్రామ వాసులు

అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రెండో వార్డు కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్



**కొడంగల్ మున్సిపల్, మార్చి,07(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం లక్ష్మిపల్లి గ్రామం నుంచి తిరుమల తిరుపతి దేవస్థాననికి పాదయాత్రగా బయలుదేరిన లక్ష్మిపల్లి గ్రామ వాసులు ఈరోజుకి ఎనిమిది 8 రోజులు అవుతుంది, కావునా ఎనిమిదవ రోజు శనివారం నంద్యాల పట్టణంలో వారి ని కలుచుకొని కొడంగల్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో సొంత డబ్బులతో అన్నప్రసాద అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులు పాదయాత్రగా వెళ్లిన లక్ష్మీ పల్లి వాసుల పాదయాత్ర పూర్తిగా దిగ్విజయం చెందాలని భగవంతుని ఆశీస్సులు కృప ఉండాలని కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు మరియు కోడంగల్ మున్సిపల్ ప్రజలకు అందరికీ కూడా మంచి జరగాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వెంకటప్ప , పురుషోత్తం, పరమేష్, నారాయణరెడ్డి, పకీరప్ప, చంద్రప్ప,బీ శేఖర్,సిహెచ్ శ్రీనివాస్, చంద్రమ్మ , గోవిందమ్మ,సంతోష, మానస,గౌరీ, సంతోష్, శ్రీను మొత్తం 35 మంది గ్రామ వాసులు పాదయాత్రగా వెళ్లారు

# జిల్లా ఉద్యాన పంటల సాగు పైగ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు

- నూతన రై తులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కల్పిస్తున్నాము
- ఆయిల్ పామ్ & ఉద్యాన పంటల సాగు లాభదాయకం
- పంట మార్పిడితో అధిక ఆదాయం



**మహబూబాబాద్, మార్చి.07( సమయం న్యూస్). :** ఆయిల్ పామ్, ఉద్యాన, కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు, పుట్టగొడుగులు, తేనె టీగల పెంపకం, మామిడి కాయలకు ఫ్రూట్ బాగింగ్ మరియు రాయితీలుశనివారం దంతాలపల్లి, నర్సింహులపేట, నెల్లికు దురు, మండలాలలోని పలు గ్రామాలను సందర్శించి ఆయిల్ పామ్, ఉద్యాన, కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు, పుట్టగొడుగులు, తేనెటీగల పెంపకం మరియు రాయితీల పై రైతులకు అవగాహన చేసి పలు రకాల సాంకేతిక, యాజమాన్య పద్ధతులు తెలియజేయడం జరిగింది.

**పథకాలు మరియు రాయితీ వివరాలు**

పథకం పేరు యూనిట్ రాయితీ రూ.

ఆయిల్ పామ్ పథకం

ఆయిల్ పామ్ విస్తరణ – మొక్కలకు ఎకరం 11,600/–

మొదటి సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగు 4,200/–

రెండవ సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగు 4,200/–

మూడవ సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగు 4,200/–

నాలుగవ సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగు 4,200/–

బిందు సేద్యం 22,518/–

మొత్తం రాయితీ 50,918/–

సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ – వీ×ణఎ

పండ్ల తోటల విస్తరణ ఎకరం

మామిడి 19,200/–

బొప్పాయి 7,200/–

నిమ్మ 19,200/–

జామ 19,200/–

డ్రాగన్ ఫ్రూట్ 64,800/–

అవకాడో 12,000/–

హైబ్రిడ్ కూరగాయలు 9,600/–

పూలు ఎకరం 8,000/–

కోకో 4,800/–

మామిడి తోటల పునఃరుద్ధరణ 9,600/–

రాష్ట్రీయ కృషి వికాస యోజన – =ఖవ్

శాశ్వత పందిర్ల నిర్మాణం అర ఎకరం 50,000/–

పట్టు పరిశ్రమ

మల్బరీ సాగు – షెడ్ నిర్మాణంతో కలిపి రెండు ఎకరాలు 5,00,000/–

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న, రాజుల కొత్తపల్లి సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాకూబ్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు రాజ్ కుమార్, నర్మద, రైతులు కుమార్, కృష్ణ, మహమూద్, తదితరులు పాల్గొన్నారు.మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి.బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి.

# జిల్లాలోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు

- మహిళల భద్రత కోసం ప్రభుత్వం,పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి
- నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS.



**నారాయణపేట, మార్చి,07(సమయం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నారాయణపేట జిల్లా లోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సంధార్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...మహిళలకు గౌరవం మరియు సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు మరియు రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్పీ అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మరింత మంది మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల మరియు సంకల్పంతో ముందుకు రావాలని ఎస్పీ ఆకాంక్షించారు.మహిళల భద్రత మరియు రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ భరోసా ఇచ్చారు.మహిళల భద్రత కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాల్లో షీ టీమ్, కళ జాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలు తమ హక్కులు, చట్టాలు మరియు భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు.ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# మహిళలే మహారాణులు

### -- పలువురు వక్తలు



**ఖమ్మం, మార్చి 7: ( సమయం న్యూస్ )** గతం కంటే ప్రస్తుతం మహిళలు ప్రవేశించని రంగం, రాణించని రంగాలు ఏమీ లేవని, అన్నింటా మహిళలు దూసుకుని పోతున్నారని, కేవలం ఇళ్లు మాత్రమే కాకుండా మెంత్తం సమాజాన్ని తమ భుజాన మోస్తూ సంరక్షిస్తున్న వారంతా.. మహిళలే కాబట్టి మహిళలే మహారాణులని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం ముందస్తు అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని రఘునాథ పాలెం మండల కేంద్రంలో గల నిర్మాణం కానున్న సేవా లాల్ మహరాజ్ ఆలయ ప్రాంగణంలో వీరనారీమణుల ఆశయసాధన సమితీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మహిళల ప్రాశస్త్యాన్ని, ప్రాధాన్యతను నేటి సమాజంలో వారి ఔనత్యాన్ని ప్రస్తావిస్తూ ప్రసంగించారు. తొలుత వీరనారీమణుల ఆశయ సాధన సమితీ గౌరవ సలహాదారులు, ముఖ్య అతిథి చిట్యాల స్వేత మాట్లాడుతూ.. సమాజంలో గల ద్వంద్వ ప్రవృత్తిని ఎండగట్టాలని మహిళలకు తగిన గౌరవం ఇస్తామంటూనే వారిని అగౌరపరిచే పరిస్థితుల మధ్య మనం జీవిస్తున్నామని వీటికి ఎదురీదుతూనే ప్రతిఘటనాత్మక పోరాటాలు చేయాలని అప్పుడు మనకు విజయాలు దక్కుతాయని అన్నారు. మహిళలు తలుచుకుంటే అసాధ్యమనేది ఏదీ లేదని, కుంగిపోకూడదని మన మీద ఇల్లు, సమాజమే ఆధారపడి ఉండగా మనం వెనుకడుగు వేయకూడదని అన్నారు. నేటి తరం చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మిస్సెస్ ఇండియా ఫస్ట్ రన్నరప్ ఎంఏ.ఫర్హా మాట్లాడుతూ.. పురుషులతో సమానంగా సమాజంలో ఉన్నటువంటి మహిళలు సామాన్య మహిళలుగా మిగలకూడదని అనుకుంటే వారు ముందుకొచ్చి జ్ఞానాన్ని సముపార్జించుకోవాలని కోరారు. మహిళలు వివక్షతకు, ఆత్మ న్యూనతకు కూడా గురికాకూడదనుకుంటే వారంతా జ్ఞానం కోసం .., ఆ జ్ఞానానికి విద్యాభ్యాసన అత్యంత ఆవశ్యకత అని అన్నారు. ఇదే సమయంలో తమ ఆరోగ్యం, తమ ఆర్థిక భద్రతలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని విషయాల్లో పరిపూర్ణత సాధించాలని అప్పుడు మహిళలకు ఎలాంటి అవరోధాలు ఉండవని తెలిపారు. సామాజిక ఉద్యమకారిణి విజయలక్ష్మీ మాట్లాడుతూ.. సమాజంలో అత్యధిక సంఖ్యాక వర్గంగా మన మహిళలే ఉన్నారని గతంలో వలే కాకుండా నేడు మనం మహరాణులు గా సమాజంలో ప్రభావ శీలులు గా జీవిస్తున్నామని అన్నారు. కారణం విద్య కాబట్టి ప్రతీ ఒక్కరు చదువుకోవాలని సూచించారు. రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ.. నేడు అన్నింట మహిళలే దూసుకుని పోతున్నారని అన్నారు. మహిళలకు తగిన ప్రోత్సాహం అందజేస్తే వారు మంచిగా రాణిస్తారని పేర్కొన్నారు. మహిళల పట్ల వివక్షతను ప్రదర్శించకూడదని వారికి తగిన సహకారం అందజేస్తే మంచిదని తాను కూడా మహిళల పట్ల సానుభూతితో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటానని అన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితీ జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ బాణోత్ భద్రు నాయర్, రఘునాథపాలెం సర్పంచ్ గాజుల క్రిష్ణ, గిరిజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ వీరన్న నాయక్ లు ప్రసంగించగా నాయకులు భూక్యా జ్యోతి, కె.స్పందన, జాన్సీ, నాగమణి, సరోజిని, బాణోత్ ఉషా, వి.భద్రమ్మ, కవిత, లక్ష్మీ, సుభద్ర, రంగమ్మ, లక్ష్మీ నాయక్, బి. లక్ష్మీ, విజయ, షరీఫా బేగం, ప్రమీల, నద్యా నాయక్, బాలు నాయక్, సంజీవరావు, దాసరి శ్రీనివాస్, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, యాకేష్, విజయ, శ్రీనివాస చారీ, వీరన్న, డాక్టర్ రామకోటీ, నాగరాజు, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

### కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీఓ ఉషశ్రీ, డాక్టర్ కె.వి శ్రావణి,డాక్టర్. సాకేత్



**కొడంగల్ మున్సిపల్, మార్చి,07(సమయం న్యూస్) :** కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో శనివారం కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొడంగల్ మండల అభివృద్ధి అధికారి కె. ఉషాశ్రీ, కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్. కె. వి. శ్రావణి, డాక్టర్. సాకేత్ హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం. పి డి. ఓ మాట్లాడుతూ మహిళలకు ఒకప్పుడు ఆకాశం హద్దు అనేవారని కాని నేడు అంతరిక్షాన్ని కూడా వారు జయించారన్నారు. ఒకప్పుడు మహిళలకు ఆర్మీ, పైలట్, లోకో పైలట్ వంటి ఉద్యోగాల్లో చేరే అవకాశం ఉండేది కాదని కాని నేడు మహిళలు చేయని ఉద్యోగమే లేదని మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. ఇప్పటికీ మహిళలు వివక్షతకు గురవుతున్నారని, డ్రగ్స్, బాల్య వివాహాలు వంటి విషయాల పట్ల అప్రమత్తతంగా ఉండాలన్నారు. షీటీమ్స్ సహకారాన్ని పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ తల్లిని గౌరవించాలన్నారు. సమాజం మొత్తం ఒక వైపు ఉన్నా పిల్లలకు అండగా ఉండేది ఒక్క తల్లి మాత్రమే నన్నారు. కళాశాలలో విద్యాభోధన అద్భుతంగా ఉందని విద్యార్థులు కళాశాలలో గల వసతుల్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు.డాక్టర్ కె. వి. శ్రావణి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం హెచ్. పి. వి టీకాను ఉచితంగా అందిస్తున్నదని.విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తల్లి మాట వినని కొడుకు, భార్య చెబితే వినని భర్త, కూతురు అడిగితే కాదనని తండ్రి ఉండరని అది వారి గొప్పతనమన్నారు. మహిళలు ఎంతో ఓర్పుతో కుటుంబ బాధ్యతను నిర్వర్తిస్తున్న ఆదర్శ మూర్తులన్నారు. ఇప్పటికీ మహిళలు సమాన పనికి సమాన వేతనం పొందడం లేదన్నారు. ఇది తొలగినప్పుడే సమాజ వికాసం సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ యం. హరిప్రియ, ఐ. క్యూ. ఏ. సి కోఆర్డినేటర్ టి. రాంబాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఆర్. శ్రీనివాస్. కె. అన్నపూర్ణ, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడు దశల పోరాటానికి టీఎస్ యూటీఎఫ్ సిద్ధం




**ఖమ్మం, మార్చి 7: ( సమయం న్యూస్ )** కేజీబీవీ, యూఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర కమిటీ పలుపుమేరకు మూడు దశల పోరాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దీనికి ఉద్యోగులు సిద్ధం కావాలని టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షుడు రాయబారపు రమేశ్, ప్రధాన కార్యదర్శి బియ్యని క్రిష్ణయ్య శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ), పట్టణ గురుకులాల్లో (యూఆర్ఎస్) బోధన, బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ వైకరికి నిరసనగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నామని అన్నారు. వీటి సమస్యలు దీర్ఘ కాలంగా పరిష్కారం కాకుండా ఉండిపోతున్నాయని, రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నప్పటికీ వేతనాలు సరిగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారుల ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేర్చలేదని గత సంవత్సరంలో 29రోజుల పాటు సమ్మె చేసిన సందర్భంలో ఉప ముఖ్యమంత్రితొ జరిగిన చర్చలలో అంగీకరించిన అంశాలు కూడా అమలు కాలేదని అర్నారు. ఈ సమస్యల సాధనలో భాగంగా ఈ నెల 9న మధ్యాహ్నం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలని పేర్కొన్నారు. ఇదే నెలలో 16న జిల్లా కేంద్రంలో, డివిజన్ కేంద్రాల్లో సైతం నిరసన, అప్పటికీ ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈ నెల 20 చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, భీమ్ భరత్



**చేవెళ్ల మార్చ్ 07 ( సమయం న్యూస్) :** మొయినాబాద్ మండల్ అజీజ్ నగర్ లో నీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొన్న చేవెళ్ళ మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి తో పాటుగా పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , తదితరులు సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి మహిపాల్ రెడ్డి ,నరేందర్ గౌడ్ ,పాల్గొన్నారు .'

# జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో కోస్గి మండలంలో MSME పాలసీపై అవగాహన కార్యక్రమం



**కోస్గి మున్సిపల్,(మం)మార్చి,07(సమయం న్యూస్) :** జిల్లా పరిశ్రమల కేంద్రం (Jilla Parisramala Kendram) EDC టీం ఆధ్వర్యంలో కోస్గి మండలంలో (ఎంఎస్ఎంఈ) పాలసీపై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు,రాయితీలు మరియు రుణ సదుపాయాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా జిల్లా పరిశ్రమల కేంద్రం ఐపిఓ నర్సింగ్ రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ కుమార్,(ఈడీసి) మేనేజర్ పి. నవీన్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు. వారు ఎం ఎస్ ఎం ఈ(మీవీజు) పాలసీ, పరిశ్రమల స్థాపనకు అవసరమైన విధానాలు, బ్యాంకుల ద్వారా లభించే రుణ సదుపాయాలు మరియు యువతకు ఉన్న స్వయం ఉపాధి అవకాశాల గురించి వివరంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువత, మహిళా సంఘాల సభ్యులు మరియు పారిశ్రామిక రంగంపై ఆసక్తి ఉన్న వారు పాల్గొని అధికారుల నుండి మార్గదర్శకాలను పొందారు. అధికారులు యువత పరిశ్రమల స్థాపన వైపు ముందుకు వచ్చి స్వయం ఉపాధి సాధించాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు మంచి స్పందన తెలియజేసి, ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా (ఎంఎస్ఎంఈ) రంగంపై ప్రజలకు మంచి అవగాహన కలిగిందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం...కోస్గి మున్సిపాలిలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

### కోస్గి మున్సిపల్ చెర్మెన్ నాగులపల్లి నరేందర్...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు



**కోస్గి మున్సిపల్, మార్చి,07(సమయం న్యూస్) :** ప్రజా పలాన – ప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం కోస్గి మునిసిపాలిటీలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడంజరిగింది.మరియు అనంతరం అంతర్జాతీయ మహిళ దినోవత్సవము పురస్కరించుకొని మున్సిపల్ మహిళ పారిశుధ్య కార్మికులకు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చెర్మెన్ నాగులపల్లి నరేందర్,మున్సిపల్ కమిషనర్ నాగరాజు,కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# నేడు భారత్-కివీస్ తుది పోరు



## విశ్వవిజేత ఎవరో తేల్చుకునే సమయం

టీ20 ప్రపంచకప్ 2026 తుది అంకానికి చేరుకుంది. కోట్లాది మంది క్రికెట్ ప్రేమికుల నిరీక్షణకు తెరదించుతూ.. నేడు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్-న్యూజిలాండ్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఈ రెండు జట్లు ఫైనల్లో తలపడటం ఇదే తొలిసారి. ఇప్పటివరకు ఐసీసీ ఈవెంట్లలోని వన్డే, టెస్ట్ ఫార్మాట్లలో మూడుసార్లు ఫైనల్లో తలపడగా.. కివీస్ రెండు సార్లు, భారత్ ఒకసారి గెలిచాయి. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లో విశ్వవిజేత ఎవరో తేల్చుకునే సమయం ఆసన్నమైంది. గ్రూప్ దశలో అజేయంగా నిలిచిన టీమిండియా సూపర్ 8కు చేరుకుంది. అయితే సూపర్ 8లో తొలి మ్యాచ్‌లో సౌతాఫ్రికా చేతిలో ఘోరంగా ఓడింది. అనంతరం పుంజుకొని సెమీస్ చేరింది. ఇక ఉత్కంఠ భరితంగా సాగిన సెమీఫైనల్ పోరులో ఇంగ్లండ్‌ను ఓడించి ఫైనల్ చేరింది. ఇక కివీస్ విషయానికి వస్తే గ్రూప్ దశలో సౌతాఫ్రికా చేతిలో ఓడి.. సెమీస్‌లో అదే జట్టుపై ప్రతీకారం తీర్చుకొని ఫైనల్ చేరింది. టి20 ప్రపంచకప్‌లలో ఫైనల్ చేరడం టీమిండియాకు ఇది నాలుగో సారి. 2007, 2014, 2024లలో ఫైనల్ చేరింది. ఇందులో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. 2014లో శ్రీలంక చేతిలో ఫైనల్లో ఓడింది. ఇక ఫైనల్ చేరడం న్యూజిలాండ్‌కు ఇది రెండోసారి. 2021లో ఫైనల్ చేరినా రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో టీమిండియా గెలవాలంటే ఫామ్‌లో ఉన్న సంజూ సామ్సన్ మరోసారి చెలరేగాల్సి ఉంది. గత రెండు మ్యాచ్‌ల్లోనూ అతడు చాలా గొప్పగా ఆడాడు. వెస్టిండీస్‌పై ఒంటి చేత్తో టీమిండియాను గెలిపించాడు. ఇక ఇంగ్లండ్ పై కూడా రాణించాడు. ప్రస్తుతం అతడు టీమిండియా వృష కర్మలా కనిపిస్తున్నాడు. వృష కర్మ అంటే తన ధర్మాన్ని పాటించేవాడు. లేదా కార్యసాధకుడు. ఇక్కడ సంజూ సామ్సన్ ధర్మం బ్యాట్‌తో పరుగులు సాధించడం. టీమిండియాకు భారీ స్కోరును అందించడం. ఇక వికెట్ కీపర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించడం. సూపర్ ఫామ్‌లో ఉన్న సంజూ సామ్సన్ ఫైనల్లో 10 ఓవర్ల పాటు క్రీజులో ఉన్నా చాలు.. టీమిండియాకు శుభారంభం లభించడం ఖాయం. ఇక ఫైనల్లో అభిషేక్ శర్మకు ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు ఉంటుందో లేదో చెప్పలేని పరిస్థితి. అతడిని తప్పించి రింకూ సింగ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇషాన్ కిషన్‌ను ఓపెనర్‌గా పంపాలని వారు సూచిస్తున్నారు. అభిషేక్ శర్మ ఈ టోర్నీలో ఆడిన 7 మ్యాచ్‌ల్లో కేవలం 89 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రయిక్ రేట్ కూడా దారుణంగా ఉంది. ఇటువంటి సమయంలో అతడిని పక్కన పెట్టి రింకూ సింగ్‌కు అవకాశం ఇవ్వడం మంచిదే. ఇక భారత బౌలింగ్ కూడా కాస్త కలవర పెడుతుంది. బుమ్రా మినహా మిగిలిన బౌలర్లు లయలో లేరు. ఆశలు పెట్టుకున్న వరుణ్ చక్రవర్తి గత రెండు మ్యాచ్‌ల్లోనూ విఫలం అయ్యాడు. అర్ష్ దీప్ సింగ్ తేలిపోతున్నాడు. హార్దిక్ పాండ్యా కూడా టచ్‌లో లేడు. అక్షర్ పటేల్ ఫర్వాలేదనిపిస్తున్నాడు. బుమ్రా మాత్రమే రాణిస్తున్నాడు. ఫైనల్లో వరుణ్ చక్రవర్తి, అర్ష్ దీప్ సింగ్ రాణిస్తే టీమిండియా విజయం ఖాయం. భారత్ తరహాలోనే న్యూజిలాండ్ కూడా పడుతూ లేస్తూ ఫైనల్ చేరింది. కానీ సౌతాఫ్రికాతో సెమీఫైనల్లో ఆ జట్టు సాధికారిక ప్రదర్శనతో ఫైనల్లో అడుగుపెట్టింది. మరోవైపు భారత్ మాత్రం సెమీస్‌లో ఇంగ్లండ్‌పై గట్టెక్కినా.. తమ బౌలింగ్ బలహీనతలను బయటపెట్టుకుంది. ఇప్పటి వరకు కూడా భారత్ సాధికారిక ప్రదర్శన చేయలేదు. అంతేకాకుండా భారత్‌కు ఏ మాత్రం అచ్చిరాని అహ్మదాబాద్ మైదానంలో ఈ ఫైనల్ జరుగుతుండటం అభిమానులకు ఆందోళన కలిగిస్తోంది. ఇన్నాళ్లు ఆడింది ఒక ఎత్తు అయితే.. ఫైనల్ గెలవడం మరో ఎత్తు. కాబట్టి ఈ టోర్నీలో భారత్ విజేతగా నిలవాలంటే తమ ఆటతో పాటు వ్యూహాలను కూడా మార్చక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా సూపర్-8 దశ నుంచి తేలిపోతున్న వరుణ్ చక్రవర్తిని పక్కన పెట్టాలనే డిమాండ్ వినిస్తోంది. బ్యాటర్లు అటాక్ చేయడంతో ఆత్మవిశ్వాసం కోల్పోతున్న వరుణ్ చక్రవర్తి.. లైన్ అండ్ లెంగ్త్ మిస్సవుతూ ధారళంగా పరుగులిస్తున్నాడు. ఇంగ్లండ్‌తో సెమీస్‌లో అతను 4 ఓవర్లలో 64 పరుగులిచ్చుకున్నాడు. అతని కెరీర్‌లోనే ఇది అత్యంత చెత్త రికార్డ్. ఈ క్రమంలోనే వరుణ్ చక్రవర్తి స్థానంలో కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తే ఎలా ఉంటుందనే చర్చ జరుగుతోంది. మరీ టీమ్‌మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో చూడాలి. విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చేందుకు గంభీర్ పెద్దగా ఇష్టపడకపోవచ్చు. కానీ వరుణ్ ఫామ్ చూస్తే పక్కన పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ టోర్నీలో పాకిస్థాన్‌తో మాత్రమే ఆడిన కుల్దీప్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. మరి టీమ్ మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో చూడాలి.

ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. తన ఆఫ్ స్పిన్ బలహీనతను అధిగమించలేకపోతున్నాడు. ఈ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన అభిషేక్ శర్మ.. జింబాబ్వేతో హాఫ్ సెంచరీ బాది టచ్‌లోకి వచ్చినట్లు కనిపించాడు. కానీ తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో అదే చెత్త ప్రదర్శన కనబర్చాడు. దాంతో అతన్ని పక్కనపెట్టి రింకూ సింగ్‌ను తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. కానీ మాజీ క్రికెటర్లు, టీమ్‌మేనేజ్‌మెంట్ మాత్రం అభిషేక్ శర్మకు అండగా నిలుస్తోంది. కనీసం వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికైనా ఫైనల్లో అభిషేక్ శర్మ చెలరేగాలి. అతను స్వేచ్ఛగా ఆడితే మ్యాచ్ వన్‌సైడ్ అవుతుంది. అది ఫైనల్ కావాలని టీమ్‌మేనేజ్‌మెంట్ కోరుకుంటుంది. కాబట్టి రింకూ సింగ్‌కు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. ఓపెనర్‌గా సంజూ సూపర్ ఫామ్‌లో ఉండగా.. ఇషాన్ కూడా టచ్‌లోకి వచ్చాడు. కెప్టెన్ సూర్యనే భారీ ఇన్నింగ్స్ బాకీ ఉన్నాడు. తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా సూపర్ ఫామ్‌లో ఉన్నారు. టాప్ -6 బ్యాటర్లు ఏ ముగ్గురు చెలరేగినా భారత్ భారీ స్కోర్ చేస్తోంది. అక్షర్ పటేల్ వరకు బ్యాటింగ్ డెప్త్ ఉండటం కలిసొచ్చే అంశం. పేసర్లలో జస్ప్రీత్ బుమ్రా అదరగొడుతుండగా.. హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్ కట్టడిగా బౌలింగ్ చేయాల్సి ఉంది. శివమ్ దూబే బౌలింగ్‌ను నమ్మలేని పరిస్థితి నెలకొంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో సత్తా చాటితేనే టీమిండియా విజేతగా నిలుస్తుంది. లేదంటే నోటికాడికి వచ్చిన ముద్ద చేజారినట్లు కప్ కోల్పోతుంది. ఈ మ్యాచ్‌ను భారత్‌లో టీవీలో చూడాలనుకునే వారు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానల్స్‌లో వీక్షించవచ్చు. అయితే, దీని కోసం మీరు సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇక డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో చూడాలనుకునే వారికి జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది. ఇక్కడ కూడా సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ అవసరం కావచ్చు. మీరు పైసా ఖర్చు లేకుండా ఈ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడాలనుకుంటే.. డీడీ స్పోర్ట్స్ ఛానల్ మీకు అందుబాటులో ఉంది. అయితే, ఇది కేవలం డీడీ ఫ్రీ డిష్ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది. ప్రైవేట్ కేబుల్ లేదా డిటిహెచ్ కనెక్షన్‌లలో డీడీ స్పోర్ట్స్ మ్యాచ్‌ను ప్రసారం చేయదు. కాబట్టి ఫ్రీ డిష్ ఉన్నవారు ఎంచక్కా ఇంట్లోనే కూర్చుని ఉచితంగా ఫైనల్ మజాను ఆస్వాదించవచ్చు. టీమిండియాలో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా వంటి విధ్వంసకర ఆటగాళ్లు ఉన్నారు. అటు కివీస్ జట్టులో మిచెల్ శాంట్నర్ నాయకత్వంలో ఫిన్ అలెన్, డారిల్ మిచెల్, రచిన్ రవీంద్ర వంటి ప్రమాదకర ఆటగాళ్లు భారత్‌ను అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.



## బుమ్రా కూడా మనిషేనని, తప్పులు చేయవచ్చు

### న్యూజిలాండ్ ఆటగాడు గ్లెన్ ఫిలిప్స్

సెమీఫైనల్లో అద్భుతమైన విజయం సాధించిన తర్వాత, టీమిండియా టైటిల్‌కు కేవలం ఒక అడుగు దూరంలో ఉంది, కానీ న్యూజిలాండ్ ఇప్పటికే మ్యాచ్‌కు ముందే తన వ్యూహాన్ని స్పష్టం చేసింది. స్టార్ న్యూజిలాండ్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గురించి ఆసక్తికరమైన ప్రకటన చేస్తూ, అతను కూడా మనిషేనని తప్పులు చేయగలడని చెప్పాడు. నిజానికి, టీ20 ప్రపంచ కప్ 2026 సెమీ-ఫైనల్లో, భారత జట్టు ఇంగ్లాండ్‌ను 7 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ అధిక స్కోరును నమోదు చేసింది . డెత్ ఓవర్లలో బుమ్రా అద్భుతమైన బౌలింగ్ జట్టు విజయాన్ని ఖాయం చేసింది. బుమ్రా ఫామ్‌ను దృష్టిలో ఉంచుకుని, న్యూజిలాండ్ ఆటగాళ్లు కూడా పూర్తిగా సిద్ధంగా మైదానంలోకి దిగేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఫైనల్‌కు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో గ్లెన్ ఫిలిప్స్ మాట్లాడుతూ, బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడని, కానీ ప్రతి ఆటగాడిలాగే, అతను కొన్నిసార్లు తప్పులు చేస్తాడని చెప్పాడు. "బుమ్రా ఒక తెలివైన బౌలర్, చాలా వైవిధ్యం కలిగి ఉంటాడు. అతను చాలా కచ్చితమైన యార్కర్లను వేస్తాడు, ముఖ్యంగా డెత్ ఓవర్లలో, కానీ అతను కూడా మానవుడే, అతను ఒక రోజు తప్పు చేస్తే, మనం ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నాడు. ఫిలిప్స్ కూడా తన జట్టు ఒకో వ్యూహంతో మైదానంలోకి దిగదని చెప్పాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ పరిస్థితులకు అనుగుణంగా తమ వ్యూహాలను మార్చుకుంటారని వెల్లడించారు. బౌలర్లకు అనుగుణంగా తమ లైన్ అండ్ లెంగ్త్‌ను మార్చుకుంటారు. బుమ్రా నాలుగు ఓవర్లు వేయడం కూడా తమకు అనుకూలంగా మార్చుకోవాలని న్యూజిలాండ్ జట్టు భావిస్తోంది. బుమ్రా బాగా బౌలింగ్ చేస్తే, బ్యాట్స్‌మెన్ అలవాటు పడాల్సి ఉంటుందని, కానీ అతను బౌలింగ్ మిస్ అయితే, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం చాలా ముఖ్యమని ఫిలిప్స్ అభిప్రాయపడ్డాడు. మార్చి 8న జరిగే భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్ పైనే ఇప్పుడు అందరి దృష్టి ఉంది. రెండు జట్లు అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాయి. పోటీ చాలా కఠినంగా ఉంటుందని భావిస్తున్నారు. మూడోసారి ప్రపంచ కప్ గెలవాలనే కలతో భారత జట్టు మైదానంలోకి దిగుతుంది, న్యూజిలాండ్ తన తొలి టైటిల్‌ను లక్ష్యంగా పోరాడుతోంది. తత్ఫలితంగా, ఫైనల్ మ్యాచ్ బ్యాట్స్‌మెన్, బౌలర్ల మధ్య తీవ్ర పోరాటానికి సాక్ష్యంగా ఉంటుందని భావిస్తున్నారు, ముఖ్యంగా జస్ప్రీత్ బుమ్రా వంటి బౌలర్‌ను ఎదుర్కొన్నప్పుడు అది మరింత ఆసక్తిగా మారుతుంది.

................

## వరుణ్ స్థానంలో సిరాజ్ జట్టులోకి !?




మరికొద్ది గంటల్లో టీ20 ప్రపంచకప్ 2026 విజేత ఎవరో తేలిపోనుంది! అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం అనగా మార్చి 8వ తేదీ జరగనున్న ఈ సూపర్ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌కు ముందు టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌ను 'ప్లేయింగ్ ౹×' ఎంపిక తీవ్రంగా కలవరపెడుతోంది. సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై విజయం సాధించినప్పటికీ, భారత బౌలింగ్ విభాగంలో కొన్ని లొసుగులు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఫామ్ టీమ్‌కు ఆందోళన కలిగిస్తోంది. ఈ టోర్నీలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నప్పటికీ, సెమీఫైనల్‌లో వరుణ్ దారుణంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లలో బౌలింగ్ సంధించి ఏకంగా 64 పరుగులు సమర్పించుకున్నాడు. వరుణ్ ప్రతి బంతికి అతిగా ఆలోచిస్తూ తన మార్క్‌ను కోల్పోతున్నాడనే వాదన వినిపిస్తుంది. వికెట్ కీపర్ సంజూ శాంసన్ అతనికి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై విజయం సాధించినప్పటికీ, భారత బౌలింగ్ విభాగంలో కొన్ని లొసుగులు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఫామ్ టీమ్‌కు ఆందోళన కలిగిస్తోంది. ఈ టోర్నీలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నప్పటికీ, సెమీఫైనల్‌లో వరుణ్ దారుణంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లలో బౌలింగ్ సంధించి ఏకంగా 64 పరుగులు సమర్పించుకున్నాడు. వరుణ్ ప్రతి బంతికి అతిగా ఆలోచిస్తూ తన మార్క్‌ను కోల్పోతున్నాడనే వాదన వినిపిస్తుంది. వికెట్ కీపర్ సంజూ శాంసన్ అతనికి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. కివీస్ జట్టులో నలుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నారు. వారిని అడ్డుకోవడానికి ఆఫ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ కీలకం కాగలడు. అయితే, సుందర్‌ను తీసుకోవాలంటే ఇన్-ఫామ్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను పక్కన పెట్టడం అసాధ్యం. కాబట్టి వరుణ్ స్థానంలో సుందర్‌ను ఆడించే అవకాశాలూ ఉన్నాయి. వరుణ్ చక్రవర్తి విఫలమవుతున్న నేపథ్యంలో, అనుభవం ఉన్న కుల్దీప్ యాదవ్ పేరును కూడా మేనేజ్‌మెంట్ పరిశీలిస్తోంది. పెద్ద మ్యాచ్‌ల్లో కుల్దీప్ మ్యాజిక్ జట్టుకు ప్లస్ అవుతుందని కొందరు భావిస్తున్నారు. టీమ్‌ఇండియా ఐదో బౌలర్ కష్టాలు ఎదురుకానున్నాయి. శివమ్ దూబే ఎకానమీ రేట్ (14.12) ఆందోళనకరంగా ఉంది. ఐదో బౌలర్ కోటా పూర్తి చేయడం ఇప్పుడు తలనొప్పిగా మారింది. సాధారణంగా గెలిచే జట్టును మార్చడానికి మేనేజ్‌మెంట్ ఇష్టపడదు. ఈ సెంటిమెంట్‌ను పాటిస్తే వరుణ్‌కు మరో అవకాశం దక్కవచ్చు. ఆదివారం నాటి ఫైనల్ మ్యాచ్‌లో పిచ్ కండిషన్స్, న్యూజిలాండ్ బ్యాటర్ల బలాబలాలను బట్టి రోహిత్ శర్మ అండ్ కో తుది నిర్ణయం తీసుకోనుంది. వరుణ్ తన స్పిన్ మ్యాజిక్‌ను మళ్లీ ప్రదర్శిస్తాడా లేక సిరాజ్/కుల్దీప్ రంగ ప్రవేశం చేస్తారా అనేది ఉత్కంఠగా మారింది.



## చరిత్ర సృష్టించిన ఎనాబెల్ సదర్లాండ్

ఒకవైపు భారత్ వేదికగా పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ ఫీవర్ ఊపేస్తుంటే.. మరోవైపు ఆస్ట్రేలియా గడ్డపై మహిళల క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు నమోదైంది. భారత్, ఆస్ట్రేలియా మహిళా జట్ల మధ్య జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఆసీస్ స్టార్ ఆల్ రౌండర్ ఎనాబెల్ సదర్లాండ్ చరిత్ర సృష్టించింది. పెర్త్ వేదికగా జరుగుతున్న ఈ పోరులో సదర్లాండ్ తన బ్యాటుతో టీమిండియా బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టి, మహిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో సదర్లాండ్ అద్భుతమైన సెంచరీ (129 పరుగులు) సాధించింది. విశేషం ఏంటంటే.. మహిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు బాదిన తొలి బ్యాటర్ గా ఆమె రికార్డు సృష్టించింది. 2024లో సౌతాఫ్రికాపై డబుల్ సెంచరీ (210), 2025లో ఇంగ్లండ్‌పై 163 పరుగులు చేసిన సదర్లాండ్, ఇప్పుడు భారత్‌పై సెంచరీతో హ్యాట్రిక్ పూర్తి చేసింది. కేవలం 7 టెస్టుల కెరీర్‌లోనే 4 సెంచరీలు బాదిన ఆమె, మహిళా క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. ఇంగ్లండ్ మాజీ క్రీడాకారిణి జానెట్ బ్రిట్టన్ (5 సెంచరీలు) మాత్రమే ఆమె కంటే ముందున్నారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియాను ఆస్ట్రేలియా బౌలర్లు మొదటి రోజే వణికించారు. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 198 పరుగులకే కుప్పకూలింది. బౌలింగ్‌లోనూ మెరిసిన సదర్లాండ్ 4 వికెట్లు తీసి భారత్ పతనాన్ని శాసించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా ఒక దశలో 58 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో సదర్లాండ్, ఎల్లీస్ పెర్రీ (76) తో కలిసి 128 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును ఆదుకుంది. ఆసీస్ తన తొలి ఇన్నింగ్స్‌లో 323 పరుగులు చేసి, ఏకంగా 125 పరుగుల భారీ ఆధిక్యాన్ని సంపాదించింది. భారత్ తరఫున టెస్ట్ అరంగేట్రం చేసిన ఫాస్ట్ బౌలర్ సయాలీ సత్ఘరే ఆకట్టుకుంది. పట్టుదలగా బౌలింగ్ చేసిన ఆమె 4 వికెట్లు తీసి ఆసీస్ స్కోరును కట్టడి చేసే ప్రయత్నం చేసింది. అయితే సదర్లాండ్ ధాటికి భారత బౌలర్లు పైచేయి సాధించలేకపోయారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా మ్యాచ్‌పై పట్టు సాధించగా, టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో ఏ మేరకు రాణిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. వరల్డ్ కప్ ఫైనల్ ముందు మహిళా జట్టుకు ఈ టెస్టు మ్యాచ్ గెలవడం అత్యంత కీలకంగా మారింది.

## అభిషేక్ శర్మ ఫామ్‌పై పెద్ద ఎత్తున చర్చ




ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 తుది ఘట్టానికి చేరుకుంది. మార్చి 8న అహ్మదాబాద్ వేదికగా న్యూజిలాండ్‌తో జరగనున్న ఈ మహా సంగ్రామంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే గత కొన్ని రోజులుగా టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్‌పై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఐపీఎల్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో వెలుగులోకి వచ్చిన ఈ యువ కెరటం.. ప్రపంచకప్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ కప్ టోర్నీలో అభిషేక్ ప్రదర్శన గణాంకాలు అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. టోర్నీ ఆరంభం నుంచి వరుసగా మూడు సార్లు డకౌట్ అవ్వడం అభిషేక్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. ఒకే ఒక్క అర్ధ సెంచరీ మినహాయిస్తే.. మిగతా మ్యాచ్‌ల్లో అతను రెండంకెల స్కోరు కూడా దాటలేకపోయాడు. దీంతో, "ఐపీఎల్ పిచ్‌లపై ఆడినంత సులభం కాదు ఐసీసీ టోర్నీలు" అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లో అతడిని పక్కన పెట్టి మరో ప్లేయర్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇంతటి విమర్శల సుడిగుండంలోనూ జట్టు యాజమాన్యం.. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అభిషేక్ శర్మను వెనకేసుకొస్తుండటం గమనార్హం. గంభీర్ నేతృత్వంలోని కోచింగ్ బృందం అభిషేక్ శర్మను కేవలం ఒక బ్యాటర్‌గా మాత్రమే కాకుండా జట్టులో ఒక 'ఎక్స్ ఫ్యాక్టర్'గా చూస్తోంది. ఒక్కసారి అభిషేక్ ఫామ్ అందుకుంటే ప్రత్యర్థి బౌలింగ్ దాడిని చిన్నాభిన్నం చేయగలడని గంభీర్ గట్టి నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చి అనవసరమైన ప్రయోగాలు చేయడం కంటే, నమ్మకమున్న ఆటగాళ్లకే మద్దతు ఇవ్వాలని మేనేజ్మెంట్ నిర్ణయించుకుంది. అభిషేక్ శర్మకు తోటి ఆటగాళ్ల నుంచి కూడా మద్దతు లభిస్తోంది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ కూడా అభిషేక్‌పై సానుకూల వ్యాఖ్యలు చేశారు. పెద్ద మ్యాచ్‌లలో ఒత్తిడిని అధిగమించి ఆడే సత్తా అభిషేక్‌కు ఉందని.. అటువంటి ఆటగాళ్లు ఒక్కసారి క్లిక్ అయితే మ్యాచ్ స్వరూపమే మారిపోతుందని సంజు అభిప్రాయపడ్డాడు. వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకొచ్చిన టీమిండియా.. తుది మెట్టు వద్ద రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేదని జట్టు సభ్యుల మాటలను బట్టి అర్థమవుతోంది. మొత్తానికి మార్చి 8న జరగబోయే ఫైనల్ పోరు అభిషేక్ శర్మ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. తనపై వస్తున్న విమర్శలకు మైదానంలో బ్యాట్‌తోనే సమాధానం చెప్పాల్సిన బాధ్యత అతనిపై ఉంది. గంభీర్, జట్టు యాజమాన్యం తనపై ఉంచిన నమ్మకాన్ని అభిషేక్ నిలబెట్టుకుంటే.. టీమిండియా మరోసారి ప్రపంచకప్‌ను ముద్దాడటం ఖా

# గద్దర్ సినీ అవార్డుల ప్రకటన



- చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు
- కమలహాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు
- సుద్దాల అశోక్ తేజకు సినారె అవార్డు
- ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి
- ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా
- ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్‌షో
- ఉత్తమ నటుడిగా నాగచైతన్య..
- ఉత్తమ నటిగా రష్మిక మందన్నా
- ఉత్తమ దర్శకుడిగా సాయిలు
- ఉత్తమ సంగీత దర్శకుడు - మార్క్ రాబిన్
- ఉగాది రోజు అవార్డుల బహూకరణ






**హైదరాబాద్,మార్చి7:** గద్దర్ సినీ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2025లో విడుదలైన చిత్రాలకు గద్దర్ అవార్డులను శనివారం ప్రకటించారు. అగ్ర నటుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో సత్కరించనున్నారు. ఇక, ప్రముఖ నటుడు కమల్ హాసన్‌ను పైడి జయరాజ్ అవార్డు, గేయ రచయిత సుద్దాల అశోక్ తేజను సినారె అవార్డు వరించింది. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికెట్ పొందిన చిత్రాలకు, షార్ట్‌ఫిల్మ్‌లకు ఈ అవార్డులు ప్రకటించారు. మార్చి 19 ఉగాది రోజున ఈ పురస్కారాల ప్రదానం జరగనుంది. ఈ ప్రకటన సినీ వర్గాల్లో, అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. గతేడాది ప్రారంభమైన ఈ పురస్కారాల పరంపర, ఈసారి మరిన్ని ప్రతిష్మాత్మక విభాగాలతో ముందుకు వచ్చింది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవికి 'ఎన్టీఆర్ నేషనల్' అవార్డు ప్రకటించడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డుల స్థానంలో సినీ కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దాదాపు దశాబ్ద కాలంపాటు నిలిచిపోయిన ప్రభుత్వ పురస్కారాల సంప్రదాయం రేవంత్‌రెడ్డి సర్కార్‌లో మళ్లీ ప్రారంభం కావడంతో కళాకారులకు ఎంతగానో ప్రోత్సాహంగా ఉందని సినీ ప్రముఖులు చెబుతున్నారు. ఈసారి ఉగాది రోజున సినీతారల సందడితో ఈ వేడుకను అత్యంత వైభవంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహించనుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' రెండో విడత విజేతలను జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఈ ఏడాది అవార్డుల్లో దిగ్గజ నటీనటులు, సాంకేతిక నిపుణులకు పెద్దపీట వేశారు. ఈ ఏడాది వివిధ విభాగాల్లో ఎంపికైన ప్రముఖుల జాబితాను ప్రకటించింది. స్పెషల్ అవార్డుల విభాగంలో ఎన్టీఆర్ జాతీయ అవార్డు - చిరంజీవిని వరించింది. రఘుపతి వెంకయ్య అవార్డు - రమేశ్ ప్రసాద్, పైడి జయరాజ్ అవార్డు - కమల్ హాసన్,నాగిరెడ్డి చక్రపాణి అవార్డు - అశ్వనీదత్,ఏఎన్ఆర్ అవార్డు - జయసుధ, టీఎల్.కాంతారావు అవార్డు - ఆర్.నారాయణ మూర్తి,సి.నారాయణ రెడ్డి అవార్డు - సుద్దాల అశోక్ తేజ,బీఎన్ రెడ్డి అవార్డు - సింగీతం శ్రీనివాసరావులను వరించాయి. ఇక ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి, ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా, ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షోలను ఎంపిక చేశారు. ఉత్తమ నటుడు - నాగచైతన్య (తండేల్),ఉత్తమ నటి - రష్మిక (ది గర్ల్ ఫ్రెండ్),ఉత్తమ దర్శకుడు - సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి),బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ అన్ నేషనల్ ఇంటిగ్రేషన్ - తండేల్,ఉత్తమ సందేశాత్మక చిత్రం - కోర్ట్,ఉత్తమ ప్రజాదరణ చిత్రం - సంక్రాంతికి వస్తున్నాం,ఉత్తమ నూతన దర్శకుడు - సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్),ఉత్తమ బాలల చిత్రం-అనగనగా ఉత్తమ సహాయ నటుడు - శివాజీ (దండోరా),ఉత్తమ సహాయ నటి - భూమిక (యుఫోరియా),ఉత్తమ సంగీత దర్శకుడు - మార్క్ రాబిన్ (దండోరా),ఉత్తమ గాయకుడు - అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి),ఉత్తమ గాయని - సాహితీ చాగంటి (కన్నప్ప), ఉత్తమ బాలనటుడు - మాస్టర్ రోహన్ (ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో),ఉత్తమ కథా రచయిత - గుణశేఖర్ (యుఫోరియా),ఉత్తమ స్క్రీన్ ప్లే - అనిల్ రావిపూడి (సంక్రాంతికి వస్తున్నాం),ఉత్తమ గేయ రచయిత - నందకిశోర్ (కుబేర),ఉత్తమ సినిమాటోగ్రాఫర్ - కార్తీక్ ఘట్టమనేని (మిరాయ్),ఉత్తమ ఎడిటర్ - శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్),ఉత్తమ ఆడియోగ్రాఫర్ - ఎం.ఆర్ రాధాకృష్ణన్ (కిష్కింధపురి),ఉత్తమ కొరియోగ్రాఫర్ - సందీప్ (ఛాంపియన్),ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్ - తోటతరణి (ఛాంపియన్),ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ - గోవిందరాజు (అఖండ -2),ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ - చంద్రకాంత్ (ఛాంపియన్),ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్ - పీటర్ హెయిన్స్ (ఛాంపియన్),స్పెషల్ జ్యూరీ అవార్డుల కింద శ్రీరాజ్ రాచకొండ (23 ఫిల్మ్),చైతు జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి),రోషన్ మేక (ఛాంపియన్),అనంతిక (8 వసంతాలు)కు దక్కాయి. గద్దర్ అవార్డులపై సినీరంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ అవార్డులను మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించే వేడుకలో ప్రదానం చేయనున్నారు. స్పెషల్ జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ నేతృత్వంలోని కమిటీ ఈ అవార్డులను ఎంపిక చేసింది.

## దీపికకు మద్దతు ప్రకటించిన అనన్య పాండే

ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన వర్కింగ్ అవర్స్ అంశంపై తాజాగా నటి అనన్య పాండేమాట్లాడారు. కరీనా కపూర్, కల్యాణి ప్రియదర్శన్‌లతో కలిసి ఆమె 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో వర్కింగ్ అవర్స్ గురించి ప్రస్తావించారు. 'దీపికా పదుకొణె అంకితభావం ఉన్న నటి. నేను ఆమెతో కలిసి పని చేశాను. అప్పుడు దీపిక ఎలాంటి డిమాండ్లు చేయలేదు. వర్క్‌షాప్‌లకు కూడా వచ్చేవారు. షూటింగ్ విషయంలో ఎప్పుడూ ఫిర్యాదులు చేయలేదు. ఇప్పుడు ఆమె ఒక బిడ్డకు తల్లి. ఆ పాపకు కనీసం రెండేళ్లు అయినా పూర్తిగా దీపిక అవసరం ఉంటుంది. అందుకే ఇప్పుడు ఇలాంటి డిమాండ్ చేశారు. ఇందులో తప్పేం లేదు. ఆమె డిమాండ్‌కు పూర్తి మద్దతు ఇస్తాను' అని అనన్య అన్నారు. కరీనా తల్లి అయిన తర్వాత ఇండస్ట్రీలో పాత ఆలోచనా ధోరణిని మార్చేశారని అనన్య అభిప్రాయపడ్డారు. ఆమె తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఇప్పుడు వస్తోన్న హీరోయిన్లకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నాయన్నారు. పరిశ్రమలో హీరోయిన్స్ తమ వ్యక్తిగత జీవితానికి, వృత్తికి మధ్య సమతుల్యత పాటించేలా నిర్మాతలతో చర్చలు జరపడంలో తప్పులేదని అనన్య పేర్కొన్నారు. పని వేళల విషయంలో ఎటువంటి కఠినమైన నిబంధనలు ఉండకూడదన్నారు. దీపికా లాంటి స్టార్ హీరోయిన్ ఇలాంటి మార్పును డిమాండ్ చేయడం వల్ల భవిష్యత్తులో అందరికీ మేలు జరుగుతుందని పేర్కొన్నారు.



## చిరుకు ఎన్టీఆర్ అవార్డు రావడం అభినందనీయం

**అవార్డు విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్**

**నాగచైతన్యకు అవార్డుపై నాగార్జున ఆనందం**

**హైదరాబాద్, మార్చి 7:** అగ్ర కథానాయకుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారం వరించింది. దీంతో ఆయనకు అభినందనలు చెబుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్ట్ పెట్టారు. ఈ వార్త తనకెంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గద్దర్ అవార్డులకు ఎంపికైన ప్రతి ఒక్కరికీ పవన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇక ఈ అవార్డు విజేతలకు అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తన కుమారుడు నాగచైతన్యను ప్రత్యేకంగా అభినందించారు. చైతూ ఉత్తమ నటుడిగా ఎంపికైనందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. 'తండేల్' సినిమాలో అద్భుతంగా నటించాడని, ఈ అవార్డుకు అతడు అర్హుడని కొనియాడారు. 'దుల్ల కొడతా నాన్న' అంటూ తండేల్ డైలాగుకు హార్ట్ ఎమోజీ జోడించి అభినందించారు. తెలంగాణ ప్రభుత్వానికి నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. ఏయన్నార్ పేరుతో అవార్డును ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏయన్నార్ అవార్డు జయసుధకు రావడం ఆనందంగా ఉందన్నారు.తాజాగా ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో ఈటీవీ విన్ సత్తా చాటింది. నాణ్యమైన కంటెంట్‌తో కుటుంబ ప్రేక్షకులను అలరించేందుకు ఎప్పుడూ ముందుండే ఈటీవీ విన్ ఏకంగా 6 అవార్డులను సొంతం చేసుకుంది. ఈ సంస్థ నిర్మించిన రాజు వెడ్స్ రాంబాయి 4 అవార్డులకు ఎంపిక కాగా.. ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ (డెబ్యూ)గా లిటిల్ హార్ట్స్, ఉత్తమ బాలల చిత్రంగా అనగనగా నిలిచాయి.





## ఉస్తాద్ భగత్‌సింగ్.. నెట్‌ఫ్లిక్స్‌తో కుదరిన డీల్

ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న హరీశ్ శంకర్ ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభమైన కొన్ని రోజుల్లోనే ఓటీటీ డీల్ కుదిరినట్లు ఆయన తాజాగా తెలిపారు. తన వ్యక్తిగత పరిశీలన కోసం కీలక సన్నివేశాలను ఎడిట్ చేసి ఒక చిన్న వీడియో సిద్ధం చేసుకున్నానని.. ఆ విజువల్స్ చూసిన నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు సినిమాపై సంతృప్తి వ్యక్తం చేశారని హరీశ్ శంకర్ పేర్కొన్నారు. ఆ క్లిప్స్‌లోని కంటెంట్, మేకింగ్ స్టైల్ నచ్చడంతో 20 నిమిషాల్లోనే డీల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆయన వివరించారు. రూ. 80కోట్ల కు ఈ సినిమా ఓటీటీ డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ - హరీశ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఓవర్సీస్‌లో దీని బుకింగ్స్ కూడా ప్రారంభమైన విషయం తెలిసిందే.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక

● షాబాద్ మండలంలో కార్యక్రమాలు



**చేవెళ్ల మార్చి 7: (సమయం న్యూస్) :** షాబాద్ మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు మన్మరి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లో గ్రామ సర్పంచ్ లాలాపేట బందయ్య,గ్రామ కార్యదర్శి శివకుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బసప్ప,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాయులు మర్పల్లి అశోక్,ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రత,పారిశుధ్యం పై ప్రతిజ్ఞ చేయించి పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బసప్ప , మర్పల్లి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని,అందులో భాగంగా పాఠశాలల్లో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం మార్చి పదిహేను తారీకు వరకు కొనసాగుతుందని, ఈ పది రోజుల్లో గ్రామాల్లో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత,పారిశుధ్యం, ప్రభుత్వ భవనాల సంరక్షణ,రికార్డుల సమగ్ర నిర్వహణ,పెండింగ్ ఫైల్ల పరిష్కారం,డిజిటల్ పాలన బలోపేతం వంటి అంశాలపై దృష్టి సాధించాలని తెలపడం జరిగింది. విద్యాశాఖ పాలన పరిధిలో పాఠశాల ప్రాంగణమంతా పరిశుభ్రతలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, వంటశాలలు, కార్యాలయాలు శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టాలని, త్రాగునీరు,మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ కార్మికులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని,పాఠశాల సిబ్బంది అందరూ రోజువారి కార్యక్రమాలను పాటించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది దశరథ రెడ్డి, అంబర్ సింగ్,పరమేష్ సుదర్శన్,చంద్రయ్య, వెంకటమ్మ,శ్రీలత,చంద్రకళ, శ్యామలమ్మ,మల్లమ్మ, వెంకటయ్య, రాజలింగం, పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది గైర్హాజరు

● వైద్యం కోసం వచ్చిన ప్రజలు నిరాశతో వెనుతిరిగిన వైనం!

● చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్






**చేవెళ్ల: మార్చి 07: (సమయం న్యూస్):** శంకర్‌పల్లి మండలంలోని టంగుటూరు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలు దాటినా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కనిపించకపోవడంతో చికిత్స కోసం వచ్చిన వారు గంటల తరబడి ఎదురు చూసి నిరాశతో వెనుదిరుగుతున్న పరిస్థితి నెలకొంది. స్థానికుల సమాచారం ప్రకారం ఆసుపత్రికి వచ్చినప్పుడు సిబ్బంది ఎవరూ లేకపోవడం తరచుగా జరుగుతోందని ఆరోపించారు. ఇటీవల ఒక వ్యక్తి కుక్క కాటు చికిత్స కోసం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆసుపత్రికి వచ్చినప్పటికీ అక్కడ ఎవరూ లేకపోవడంతో తిరిగి వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది లేకపోవడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆసుపత్రిలో సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం.

**చేవెళ్ల మార్చి 7 ( సమయం న్యూస్) :** చేవెళ్ల మండల పరిధిలోని పామూరు గేట్ వద్ద శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో వికారాబాద్ జిల్లా నవపేట మండలం యత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి వినిల్ (19) అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలు విచారిస్తున్నారు.

# 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**నారాయణపేట మున్సిపల్ లోని 3 మరియు 4 వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్**





**నారాయణపేట, మార్చి,07(సమయం న్యూస్) :** 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, నారాయణపేట మునిసిపాలిటీలోని 3 మరియు 4 వార్డులలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టారు, ఈ డ్రైవ్‌లో మురుగు నీటిని తొలగించందం, రోడ్డు పక్కన ఉన్న పొదలు తొలగింపు, కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన చైర్‌పర్సన్ కొండా శ్వేత, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ, వైస్ చైర్‌పర్సన్ మంజుల, కౌన్సిలర్లు,నర్సయ్య, కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, మార్చి 7: ( సమయం న్యూస్ )** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ బాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేసి విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కొణిజర్ల మండలం పల్లిపాడు బస్ స్టేజి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా బోధనను గమనించారు. నాలుగు, ఐదవ తరగతి గదులలో విద్యార్థులను ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలావున్నాయి, అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్ధం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్దపెట్టి భోదన చేయాలన్నారు. ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ ను యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. మొదటి దశతో పాటు రెండవ దశ పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొణిజర్ల తహసీల్దారు అరుణ, సిఎంఓ ప్రవీణ్ కుమార్, హెడ్ మాస్టర్ లు, సంబంధిత టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన సీనియర్ నేషనల్ పారా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్



**హైదరాబాద్, మార్చి 7:** దేశవ్యాప్తంగా ఉన్న పారా క్రీడాకారుల ప్రతిభను ప్రతిబింబించే 7వ సీనియర్ నేషనల్ పారా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ శనివారం ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ (కాన్హా శాంతి వనం) వేదికగా నేటినుంచి 10 తేదీ వరకు ఈ జాతీయ స్థాయి పోటీలు జరుగుతున్నాయి. ఈ చాంపియన్‌షిప్‌లో దేశం నలుమూలల నుంచి దాదాపు 700 మంది పారా బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. వీరిలో సుమారు 200 మంది వీల్‌చైర్ క్రీడాకారులు కూడా ఉండటం విశేషం. జాతీయ చాంపియన్లు, పారాలింపిక్ పతక విజేతలు సహా ప్రముఖ క్రీడాకారులు పాల్గొనడంతో పోటీలు ఉత్కంఠభరితంగా సాగనున్నాయి. వివిధ విభాగాల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ పోటీ పడుతున్నారు. అర్హత రౌండ్లు మరియు ప్రధాన మ్యాచ్‌లు మార్చి 9 వరకు కొనసాగగా, మార్చి 10న ఫైనల్ పోటీలు నిర్వహించనున్నారు. దేశంలో పారా క్రీడలకు ప్రోత్సాహం కల్పించడంతో పాటు క్రీడాకారులకు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను నిరూపించుకునే వేదికగా ఈ చాంపియన్‌షిప్ నిలుస్తోంది. ప్రారంభ కార్యక్రమానికి భారత బ్యాడ్మింటన్ సంఘం గౌరవ ప్రధాన కార్యదర్శి మరియు పారా బ్యాడ్మింటన్ చైర్మన్ సంజయ్ మిశ్రా, పారా బ్యాడ్మింటన్ వైస్ చైర్మన్ ప్రభాకర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మిశ్రా మాట్లాడుతూ, హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రపంచ స్థాయి సౌకర్యాలతో పారా క్రీడాకారులకు అనుకూలంగా ఉండే అరుదైన వేదిక అని అన్నారు. దేశవ్యాప్తంగా పారా బ్యాడ్మింటన్‌కు పెరుగుతున్న ఆదరణను ఈ పోటీలు ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. భారత బ్యాడ్మింటన్ జాతీయ ప్రధాన కోచ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, పారాలింపిక్ మరియు ప్రపంచ చాంపియన్‌షిప్ పతక విజేతలు ఈ పోటీల్లో పాల్గొనడం సంతోషకరమని అన్నారు. యువ క్రీడాకారులకు ఇది ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ దాజీ (శ్రీ కమలేష్ డి. పటేల్) మాట్లాడుతూ, ఈ క్రీడాకారుల ధైర్యం, పట్టుదల అందరికీ స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఉత్కంఠభరితమైన పోటీలు జరగనున్నాయి. దేశంలోని అగ్రశ్రేణి పారా క్రీడాకారులు పాల్గొంటుండటంతో ఈ చాంపియన్‌షిప్‌పై క్రీడాభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ పుల్లెల గోపీచంద్ బ్యాట్మెంటన్ అకాడమీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ క్రీడా ప్రతినిధులు యువియన్ బాబు , కానూరు వంశీధర్, కోచ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యతోనే మహిళాభ్యున్నతి

● అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి






**నారాయణపేట, మార్చి,07(సమయం న్యూస్) :** విద్యతోనే మహిళాభ్యున్నతి, మహిళా సాధికారిత సాధ్యమని, మహిళలు అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని నారాయణపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి సూచించారు. సరైన అవకాశాలు కల్పిస్తే అతివలు సమర్థవంతంగా అనుకున్నది సాధిస్తారన్నారు. సమాజంలో మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులు,అవకాశాలు ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల భద్రత కోసం,ఉపాధి అవకాశాల కోసం ఓఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబంలో మగ పిల్లలు ఎక్కువ.. ఆడపిల్లలు తక్కువ అనే భేద భావం పోవాలని, మగ, ఆడ పిల్లలను సమాన దృష్టితోనే చూడాలని సూచించారు. మహిళలు ప్రధానంగా మూడింటిపై నాలెడ్జ్ పెంచుకోవాలన్నారు. మహిళలు తమకు ఉన్న హక్కులపై, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వీటితో పాటు విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏ తల్లిదండ్రులైన తమ పిల్లలకు ఇచ్చే గొప్ప వరం చదువే అని ఆయన స్పష్టం చేశారు. వేదికపై ఉన్న మహిళలు కూడా వాళ్ళ తల్లిదండ్రుల సహకారం ప్రోత్సాహంతోనే ఒక ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. చిన్న స్థాయి నుంచి దేశ స్థాయి కి ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్ మాట్లాడుతూ..పురుషులతో సమానంగా మహిళలు రాణించాలని అన్నారు. ఆర్థిక,రాజకీయ రంగాలలోనే కాకుండా ఎంచుకున్న ప్రతీ రంగంలో ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. మక్తల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ వాకిటి మానస మాట్లాడుతూ.. సృష్టికి మూలం స్త్రీ అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ గా గెలిచిన తనకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చైర్ పర్సన్ అవకాశం ఇస్తే అంత పెద్ద బాధ్యత నేను మోయగలనా అని మంత్రితో విన్నవించాననీ.. కానీ మంత్రి మాత్రం పురిటి నొప్పులనే తట్టుకున్న తల్లులకు ఇదేం పెద్ద బరువు కాదని హితవు చెప్పి తనను చైర్ పర్సన్ చేశారని ఈ సందర్భంగా వాకిటి మానస చెప్పారు. నిజానికి చెల్లిగా,తల్లిగా, భార్యగా, కోడలిగా ఎన్నో బాధ్యతలను నిర్వర్తించే మహిళలు ఏ రంగంలో నైనా రాణిస్తారని నమ్మకం తనకు వచ్చిందని ఆమె అభిప్రాయ పడ్డారు. అయితే ప్రస్తుత సమాజంలో భర్త, పిల్లలు అని కాకుండా ఉమ్మడి కుటుంబానికి మహిళలు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డిని,డిఆర్డిఓ మొగులప్ప, ఆర్టీవో మేఘా గాంధీని డీడబ్ల్యుఓ రాజేందర్ గౌడ్ ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేసిన ఐసిడిఎస్ నారాయణపేట, మక్తల్ ప్రాజెక్టుల పరిధిలోని సిడిపిఓలు, ఏ సిడిపివోలు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు, సిబ్బంది,కేస్ టేకర్లు, పోలీసులను శాలువా, మెమెంటో తో సన్మానించారు. వీరితో పాటు నారాయణపేట, మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్లను, వైస్ చైర్ పర్సన్లను, వార్డు కౌన్సిలర్లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ అశోక్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మంజుల, మహిళా కౌన్సిలర్లు కందన్ పల్లి సత్యమ్మ, జయశ్రీ, భాగ్యవతి, అరుణ,బండి రాజేశ్వరి, కల్పన రఘురామయ్య, శ్వేతా వెంకటేష్, డీడబ్ల్యుఓ కార్యాలయ ఉద్యోగులు సాయి, నర్సిములు, శైలజ, కరిష్మా, భారతి, సఖి సెంటర్ నిర్వాహకురాలు క్రాంతి రేఖ, అంగన్ వాడీ టీచర్లు, పట్టణ మహిళా సంఘాల సభ్యులు, సెర్ఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆడదే..ఆధారం.!!

## ( మనందరి కథ 'ఆడ'నే ఆరంభం )





'కార్యేషు దాసి' అంటూ.. 'దాస్యరికం' అంటగడుతరు

'కరణేషు మంత్రి' అంటూ..తన ఆలోచనలనే కొట్టిపారేస్తరు

'భోజ్యేషు మాత' అంటారే తప్ప..అంతటి స్థానం ఇవ్వరు

'శయనేషు రంభ' అని తన ఇష్టాయిష్టాలను లెక్క చేయరు

'రూపేషు లక్ష్మీ' అని పొగుడుతూనే..పక్క చూపులు చూస్తరు

'క్షమయా ధరిత్రి' అని..కీర్తిస్తూనే ఓపికకే పరీక్ష పెడుతరు

అలాంటి 'అపురూపమైన-ఆడజన్మ' ఔన్నత్యాన్ని గుర్తించి జరుపుకునేదే నేటి 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'

'భూ-దేవంత' సహనాన్ని నింపుకొని..ఆ దేవుని ప్రతిరూపంగా ప్రేమిస్తూ..అడుగడుగునా అవహేళన అఘాయిత్యాలు భరిస్తూ.. అందులోనే చిన్ని సంతోషాలనూ వెతుక్కుంటూ తృప్తిపడుతూ... బ్రతికే 'అల్పాసంతోషి' మహిళ.!

అమృత హృదయాన్ని కలిగివున్న దేవతాస్వరూపిణి మహిళ.!అమ్మమనసుతో క్షమించే పార్వతీ మాత మహిళ.! తన ఉనికిని అంతమొందించే ఆగడాలు హద్దుదాటిన వేళ అపర కాళికై అంతమొందించే శక్తిస్వరూపిణీ..మహిళా..!

సమాన హక్కులంటూ వీధిన పడే ఓ మహిళా.. నీ ఔన్నత్యమెంతటిదో నీవేరుగవా..? సమస్త సృష్టికి ఆధారభూతం నీవేకదా..

నీవు లేనిదే పురుషుడు ఏ శుభకార్యానికీ పనికిరాడంటూ వేదమే ఘోషిస్తుంది.!

స్త్రీత్వం నింపుకుని సమస్త జగత్తు శోభిస్తుంది..మహిళ అంటే 'మమతల కోవెల'.! పరమాత్మ సృష్టిలో అమృతమయమైన దీవెన..సమస్త మానవాళికి 'ఆడదే..ఆధారం' మనందరి కథ 'ఆడ'నే ఆరంభం.!!

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ప్రతి ఒక్కరి జీవితంలో ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న మహిళలకి ఓ ప్రత్యేక రోజును కేటాయించారు. అదే 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'.ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రలను పోషిస్తుంది. మగవారికి సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరివించే రోజు. ఇక 2026 ఇంటర్నేషనల్ విమెన్స్ డే థీమ్ 'ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్'. దీని అర్థం మహిళలకు అన్ని రంగాల్లో అవకాశం ఇచ్చి అభివృద్ధికి బాట వేయడం.ఇక మహిళా దినోత్సవ చరిత్ర గురించి మాట్లాడితే.. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు.

### మహిళా దినోత్సవ లక్ష్యం..

లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.

### ఈ రోజుకు 'కలర్స్-లింక్'..

ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగు న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు.అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. ఈ రోజుని సెలబ్రేట్ చేసుకోవడానికి లింగ బేధం కూడా ఉండదు.దీనిని ప్రతి ఒక్కరూ కూడా సెలబ్రేట్ చేసుకోవచ్చు. మీ జీవితంలో ఎన్నో పాత్రలు పోషించిన స్త్రీలు ఉంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపండి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందరికీ 'హ్యాపీ ఉమెన్స్ డే'.!!

### ఇక చరిత్ర విషయానికొస్తే..

1909 ఫిబ్రవరి 28న యూఎస్ఏ న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఇదే నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.





